

# సూర్య

నేటి దినపత్రిక

www.suryaa.com

చిత్తూరు తిరుపతి

శుక్రవారం 7 నవంబర్ 2025

పేజీలు 10







# కేవీబిపురం రాయల చెరువుకు పెద్ద ఎత్తున గండి



## వరద ముంపు ప్రాంతాలలో తిరుపతి జిల్లా కలెక్టర్ పర్యటన

**కేవిబిపురం, మేజర్‌న్యూస్:** కేవీపీపురం మండల కేంద్రంలోని రాయల చెరువు అక స్మాత్తుగా వలన ఎనిమిదిన్నర గంటల ప్రాం తంలో వరద ప్రవాహం ఎక్కువ అయ్యి కలతూరు మరియు కలెక్టర్ హరిజనవాడ గ్రామాలను భారీ ఎత్తున వరద ముంచేత్త డంతో భారీ ఆస్తి నష్టం పంట నష్టం జరిగింది. సుమారు 300 మీటర్ల మీరు వస్తూ ఉండడం గమనించి కలతూరు గ్రామ ప్రజలు అలాగే కలతూరు హరిజన వాడకు సంబంధించిన ప్రజలు ఇళ్లమీదకి ఎక్కి ప్రాణాలను కాపాడుకోవడం జరిగింది. ఈ వరద ముఖ్యంగా కలుత్తూరు హరిజన వాడకు భారీ ఆస్తి నష్టం మిగతా 2లో..



## ఎస్వీయూ ప్రొఫెసర్ విశ్వనాథరెడ్డి సస్పెండ్

వివరాలు 5లో

సూర్య ఎఫెక్ట్

ఎస్వీయూలో ర్యాగింగ్‌కు పాల్పడిన సైకాలజీ విభాగ అధిపతి విశ్వనాథరెడ్డిని సస్పెండ్ చేశామని రిజిస్టర్ మాదాల భూపతి నాయుడు ఒక ప్రకటనలో తెలిపారు.



4లో

## గురుదక్షిణామూర్తికి విశేష పూజలు

# చదవలేం...వెళ్లిపోతున్నాం..!







- ర్యాగింగ్‌కు ప్రోత్సహిస్తున్న అధ్యాపకునిపై చర్యలు తీసుకోకపోవడం దారుణం
- ఎస్వీయూలో ర్యాగింగ్ బూతం కోరలు చాస్తున్నా పట్టించుకోని అధికారులు
- వర్సిటీలో ఉండలేమంటూ బాధిత విద్యార్థినులు, తల్లిదండ్రుల ఆవేదన
- కారకులపై కేసులు నమోదు చేయాలంటూ పోలీసులకు ఫిర్యాదు
- వర్సిటీలో ఏమి జరుగుతోందో అర్థం కాని దయనీయ స్థితి

2లో..

**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్ న్యూస్:** కూటమి ప్రభుత్వం ఏర్పడిన తొలి రోజునే వీసీలపై అధికార పార్టీ వ్యక్తులు దాడులకు పాల్పడి అరాచకం సృష్టించారు. అనాటి నుంచి నేటి వరకు వర్సిటీలో పాలన అస్థవ్య స్థంగా మారింది. అధికారుల నిరంకుశత్వపాలనకు తెరతీశారు. దీంతో వందల మంది బోధన, బోధనేతర సిబ్బంది రోడ్డు పాలయ్యారు. 20ఏళ్లుకు పైగా వర్సిటీకి సేవలందిన వారిని ఉద్యోగాల నుంచి తొలగించి రోడ్డుపాలు చేశారు. వర్సిటీలో అధికారులు ఇష్టాను సారంగా వ్యవ హరిస్తూ ఉద్యోగులతో పాటు విద్యార్థులను సైతం వదలడం లేదు. విద్యార్థి సంఘాల గళంపై నిప్పులు చెరుగుతూ భావిభారత పౌరులపై ఏకపక్షంగా కేసులు నమోదు చేస్తున్నారు. ఇటీవల నూతన విద్యార్థినులపై సాక్షాత్తు సైకాలజీ విభాగాధిపతి ర్యాగింగ్ చేయండి అంటూ అసభ్యకరంగా సీనియర్లను ఉసిగొల్పిన ఉదంతం వర్సిటీలో కలకలం రేపింది.



8లో

## కనుల విందుగా ఆనందవల్లి అగస్తేశ్వరుల కళ్యాణం

## భారత రాష్ట్రపతి తిరుమల పర్యటన ఏర్పాట్లపై టీటీడీ అదనపు ఈఓ సమీక్ష

**తిరుమల, మేజర్‌న్యూస్:** భారతదేశ రాష్ట్రపతి ద్రౌపది ముర్మ నవంబరు 21వ తేదీన తిరుమలలోని శ్రీవెంకటేశ్వర స్వామివారిని దర్శించుకోనున్నారు. తమ రెండు రోజుల పర్యటనలో భాగంగా రాష్ట్రపతి ముందుగా నవంబరు 20న తిరుచానూరులో శ్రీ పద్మావతి అమ్మవారిని దర్శించుకుని అనంతరం తిరుమలకు చేరుకుంటారు.

8లో



# చదవలేం...వెళ్లిపోతున్నాం..!

**వర్సిటీ అధికారులపై పోలీసులకు ఫిర్యాదు**
ఎస్వీయూ గత కొన్ని రోజులుగా ప్రొఫెసర్ ప్రోత్సాహంతో జూనియర్ విద్యార్థినులపై కొనసాగుతున్న ర్యాగింగ్ కు సంబంధించి వర్సిటీ అధికారులు ఎటువంటి చర్యలు తీసుకోలేదు. దీంతో బాధిత విద్యార్థులు, తల్లిదండ్రులు విద్యార్థి సంఘాలు గురువారం ఎస్వీయూ పోలీస్ స్టేషన్లో అధికారులకు ఫిర్యాదు చేశారు. దీంతో కాసేపు పోలీస్టేషన్ ఎదుట ఉద్రిక్త వాతావరణ నెలకొంది. ర్యాగింగ్ కు పాల్పడిన సీనియర్లు, ప్రోత్సహించిన అధ్యాపకులు విశ్వనాథ్ రెడ్డిపైనా కేసులు నమోదు చేయాలని విజ్ఞప్తి చేశారు. అలాగే ర్యాగింగ్ జరిగిన తీరుపై రిజిస్ట్రార్, రెక్టార్ కు విన్నవించిన పట్టించుకోకుండా గళం విప్పిన విద్యార్థి సంఘాల నేతలపై కొందరి వ్యక్తులను, పోలీసులను ఉసిగొల్పి దాడులు చేశారని సంబంధిత అధికారులపై తక్షణం క్రిమినల్ కేసులు నమోదు చేయాలని బాధితులు డిమాండ్ చేశారు.

**అధికారులుపైశాచికంగా వ్యవహరిస్తున్నారు**
ఎస్వీయూ సైకాలజీ విభాగాధిపతి ఆదేశాలతోనే సీనియర్లు మమ్ములను ర్యాగింగ్ చేసి అసభ్యంగా వీడియోలు తీశారు. గత శని, ఆదివారాలల్లో ఇటు కళాశాలల్లోనూ అటు హాస్టల్లోనూ గంటల తరబడి పాటలు, డ్యాన్సులు వేయించి నరకం చూపించారు. సెల్ఫోన్లలో ఫోటోలు, వీడియోలు చిత్రీకరించి పైశాచికానందం పొందారు. ఈ విషయాన్ని వర్సిటీ అధికారులకు ఫిర్యాదు చేసిన నాటి నుంచి ప్రొఫెసర్ మాపై నిఘా ఉంచారు. మీకు అండగా ఉండే వారిపై కేసులు బనాయిస్తాం మీకు ఎవరు దిక్కువస్తారో చూస్తా అంటూ ఆ ప్రొఫెసర్ మమ్ములను భయభ్రాంతులకు గురిచేస్తున్నారు. అందుకే ఇక్కడ తమకు భద్రత లేదని టీసీలు తీసుకుని వెళ్లిపోతున్నాం

**వర్సిటీలో పరిస్థితులు దారుణం**
ఎంతో ప్రతిష్టాత్మకమైన ఎస్వీయూలో మా పిల్లలు సీటు సాధించారు. శ్రీవారి పాదాల చెంత ఎస్వీయూలో అధికారుల తీరు దారుణంగా తయారైంది. ర్యాగింగ్ కు గురైన మహిళా విద్యార్థుల తరపున అధికారులకు ఫిర్యాదు చేశాం. దీంతో వర్సిటీ అధికారులు తమపై పోలీసులను ఉసిగొల్పి దాడులు చేశారు. ఓ ప్రొఫెసర్ ప్రోత్సాహంతో సీనియర్ విద్యార్థులు జూనియర్ విద్యార్థులను అసభ్యకరంగా ర్యాగింగ్ చేసిన ఇప్పటి వరకు అధికారులు చర్యలు తీసుకోకపోడం దారుణం. గళమెత్తిన మాపై కేసులు నమోదు చేస్తున్నారు. ఇలాంటి పరిస్థితులు ఎస్వీయూ చరిత్రలో ఎన్నడూ చూడలేదు. అధికారుల తీరుపై బోధన, బోధనేతర సిబ్బంది సైతం ఆగ్రహంగా ఉన్నారు. పరిస్థితులు ఇలాగే కొనసాగితే పెద్ద ఎత్తున తిరుగుబాటు తప్పదు. పోలీసు అధికారుల తక్షణం విచారణ జరిపి వర్సిటీ అధికారులపై సైతం కేసులు నమోదు చేయాలి విద్యార్థి సంఘాల నాయకులు డిమాండ్ చేశారు.

**కదం తొక్కిన విద్యార్థి లోకం**
ఎస్వీయూలో పీజీ సైకాలజీ విభాగంలో నూతనంగా ఫస్ట్ ఇయర్లో చేరిన జూనియర్ విద్యార్థుల పరిస్థితి దయనీయంగా మారింది. ఈనెల ఒకటవ తారీఖు నుంచి రెండు రోజుల పాటు గంటల తరబడి నలుగు



రు విద్యార్థినులు సైకాలజీ ప్రొఫెసర్ విశ్వనాథెడ్డి ప్రొత్సాహంతో సీనియర్లు ర్యాగింగ్ కు పాల్పొడారు. ఏమి చేయలేస్థితి ర్యాగింగ్ను భరించి వెంటనే వర్సిటీ రిజిస్ట్రార్, రెక్టార్ కు విద్యార్థి సంఘాలతో కలసి విన్నవించారు. కానీ విచారిస్తున్నాం... చర్యలు తీసుకుంటాం అంటూ విద్యార్థులను, బాధితులను అధికారులు మభ్యపెట్టి అనంతరం ర్యాగింగ్కు పాల్పడిన సీనియర్ల పైనా, సదరు ప్రొఫెసర్పైనా కనీసం చర్యలు తీసుకోక పోవడంతో విద్యార్థి లోకం కన్నెర చేసింది. భారీ ఎత్తున వర్సిటీలో బాధిత విద్యార్థినులు, తల్లిదండ్రులతో కలసి ర్యాగింగ్ వ్యతిరేఖ ర్యాలీని నిర్వహించారు. దీంతో అధికారులు ర్యాగింగ్ కు పాల్పడిన, ప్రోత్సహించిన అధ్యాపకునిపై చర్యలు తీసుకోకపోగా... గళం విప్పిన విద్యార్థి నాయకులపై కేసులు బనాయించారు.

**టీసీలు ఇవ్వండి.. వెళ్లిపోతాం..**
ఎంతో ప్రతిష్టాత్మకమైన ఎస్వీయూలో మా పిల్లలు సీటు సాధించారు. శ్రీవారి పాదాల చెంత చదివే భాగ్యం కలిగిందని సంతోషపడ్డాం. కానీ మా ఆశలు ఆవిరయ్యాయి. ఎస్వీయూలో పరిస్థితితులు దారణంగా ఉన్నాయి. సాక్షాత్తు ప్రొఫెసర్ సీనియర్ల చేత ర్యాగింగ్ చేయించిన తీరు మమ్ములను కలచి వేసింది. ర్యాగింగ్ పై అధికారులను నిలదీసినా వారి నుంచి స్పందన లేదు. దీంతో ఎస్వీయూలో మా పిల్లలకు భద్రత లేదు. దీంతో టీసీలు ఇవ్వాలని డిమాండ్ చేశారు.

## కేవీబిపురం రాయల చెరువుకు పెద్ద ఎత్తున గండి

మొదటిపేజీ తరువాయి

మరియు పంట నష్టం చేకూర్చిందని చెప్పడం జరిగింది. ముఖ్యంగా వరద ప్రవాహానికి పశువులు మరియు మేకలు గొర్రెలు కొట్టుకొని పోవడం జరిగింది. అలాగే అక్కడ పరిసర ప్రాంతాల్లో ఉన్నటువంటి మోటారు వాహనాలు మరియు డాక్టర్లు వరద ముంపుకు గురి అయ్యి రెండు కిలోమీటర్ల మేర కొట్టుకొని పోవడం జరిగింది. భారీగా పశువులు మరియు పూర్తిగా నివాసానికి యోగ్యంగా కానటువంటి పరిస్థితి నెలకొల్నాయని అక్కడున్నటువంటి ప్రజలు బోరున వినిపించడం జరిగింది. సుమారు 5 6 గంటలసేపు ఈ వరద ప్రవాహం ఉన్నట్టు అక్కడ ఉన్నటువంటి ప్రజలు చెప్పడం జరిగింది. అటు తరువాత ఈ వరద ప్రవాహానికి పంట పొలాల పూర్తిగా నాశనం అయ్యాయని మరియు ఆ వచ్చినటువంటి మట్టితో పొలాలు కొట్టుకుపోయాయని విలపించడం జరిగింది. ఈ విషయాన్ని తెలుసుకున్న జిల్లా యంత్రాంగం మరియు కలెక్టర్ డాక్టర్ వెంకటేశ్వర్లు సత్యవేడు నియోజక వర్గం ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం మరియు సత్తి వేడు నియోజకవర్గ ప్రోగ్రాం కోఆర్డినేటర్ కూరపాటి శంకర్ రెడ్డి వారి బృందం మరియు జిల్లా ఎస్పీ సుబ్బరాయుడు హుటాహుటిన ముంపు వరద ప్రాంతాలకు చేరుకొని అత్యవసర సేవలను అన్ని అందించడం జరిగింది. మరియు తిరుపతి జిల్లా ఆర్డిఓ సదరు అధికారులకు ఆదేశించడం జరిగింది. తిరుపతి జిల్లా కలెక్టర్ డాక్టర్ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ ఆస్తి నష్టం మరియు పంట నష్టాలు అంచనా వేసి సమగ్ర నివేదికను ప్రభుత్వానికి అందజేస్తామని అలాగే బాధితుల ప్రతి ఒక్కరికి అండగా నిలుస్తామని హామీ ఇవ్వడం జరిగింది.



## తెదేపా కార్యకర్త మృతదేహానికి ఎమ్మెల్యే నివాళి

**చిత్తూరు ప్రతినిధి, మేజర్ న్యూస్:** చిత్తూరు రూరల్ మండలం తెలుగుదేశం పార్టీ కార్యకర్త జశ్వంత్ మృతి పట్ల ఎమ్మెల్యే గురజాల జగన్ మోహన్ సంతాపం వ్యక్తం చేశారు. చిత్తూరు రూరల్ మండలం దిగువమాసాపల్లి గ్రామ పంచాయతీ ఒంటిల్లు కృష్ణాపురం గ్రామానికి చెందిన తెదేపా బూత్ కో కన్వీనర్ జశ్వంత్ బుధవారం జరిగిన రోడ్డు ప్రమాదంలో మృతి చెందారు. గురువారం ఎమ్మెల్యే జస్వంత్ మృతదేహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కుటుంబ సభ్యులను ఓదార్చారు. కుటుంబానికి అండగా ఉంటామన్నారు. ఆర్థిక సాయం అందించారు. కార్యక్రమంలో తెదేపా నాయకులు పాల్గొన్నారు.

## కుప్పిరెడ్డి నాదముని రెడ్డి మృతికి మోహిత్ రెడ్డి నివాళులు..

**చంద్రగిరి, మేజర్న్యూస్:** చంద్రగిరి నియోజక వర్గం వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ యువజన విభాగం అధ్యక్షులు కుప్పిరెడ్డి భాస్కర్ రెడ్డి తండ్రి కుప్పిరెడ్డి నాదముని రెడ్డి గత నాలుగు రోజుల క్రితం ఆకస్మికంగా మృతి చెందారు. దీంతో ఆ కుటుంబంలో విషాదం నిండుకుంది. చంద్రగిరి పట్టణంలోని కుప్పి రెడ్డి నివాసంకు గురు వారం చేరుకున్న చెవిరెడ్డి మోహిత్ రెడ్డి నాదముని రెడ్డి చిత్ర పటానికి నివాళులు అర్పించారు. అనంతరం కుప్పిరెడ్డి భాస్కర్ రెడ్డితో పాటు ఆ కుటుంబ సభ్యులను ఓదార్చి ధైర్యం చెప్పారు. చెవిరెడ్డి మోహిత్ రెడ్డితో పాటు నివాళులు అర్పించిన స్థానిక మండల పార్టీ నేతలు, కార్యకర్తలు వున్నారు.



## ఉచిత రక్త పరీక్షా శిబిరాన్ని ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోండి

**కుప్పం,మేజర్ న్యూస్:** ఉచిత రక్త పరీక్షా శిబిరాన్ని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకొని ఆరోగ్యంగా ఉండాలని క్లస్టర్ ఇంచార్జ్ ఎం రోహిత్ కుమార్ కోరారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశాలతో ప్రభుత్వ ఎమ్మెల్సీ కంచర శ్రీకాంత్, ఏపీఎస్ ఆర్టీసీ వైస్ చైర్మన్ పి.ఎస్. మునిరత్నం, పికెఎం ఉడా చైర్మన్ డాక్టర్ సురేష్ బాబు ల సూచనలతో భవ్య హెల్త్ సర్వీసెస్ వారు యూనివర్సల్ హెల్త్ స్క్రీనింగ్ ద్వారా 49 ఉచిత రక్త పరీక్షల శిబిరాన్ని కుప్పం మున్సిపాలిటీ, 2వ వార్డ్ చిగలపల్లి నందు గురువారం నిర్వహించారు. ఈ ఉచిత రక్త పరీక్షా శిబిరాన్ని ప్రతి ఒక్కరు సద్వినియోగం



చేసుకొని ఆరోగ్యంగా ఉండాలని క్లస్టర్ ఇంచార్జ్ ఎం రోహిత్ కుమార్ స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ సెల్వరాజ్, మున్సిపల్ అధ్యక్షులు కాణిపాకం వెంకటేష్, క్లస్టర్ ఇంచార్జ్ ఎం రోహిత్ కుమార్ , పార్టీ అధ్యక్షులు నరసింహులు, బి ఎల్ ఏ సుబ్రహ్మణ్యం, యూత్ ప్రెసిడెంట్ నవీన్ కుమార్, మురుగేష్, సురేష్ , తెలుగుదేశం పార్టీ నాయకులు, హాస్పటల్ సిబ్బంది పాల్గొన్నారు.

## గిరిజన ప్రాంతాల్లో ఆషా సేవా సంస్థ సేవలు

**రేణిగుంట, మేజర్న్యూస్:** రాష్ట్రంలో ఇటీవల కురిసిన భారీ వర్షాల కారణంగా రేణిగుంట మండలం వెదుళ్ళ చెరువు ఎస్.టి.కాలనీ, మల్లవరం ఎస్.టి. కాలనీలలో నివసిస్తున్న గిరిజన కుటుంబాలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్న నేపద్యంలో వారి పరిస్థితిని ప్రత్యక్షంగా గమనించిన ఆషా సేవా సంస్థ అధ్యక్షుడు డి. జూలియన్ రాజు బాధిత కుటుంబాలకు "డొనేట్ కార్ట్" సంస్థ సౌజన్యంతో ఆషా సంస్థ ఆధ్వర్యంలో గురువారం ఉదయం గిరిజన కుటుంబాలకు బియ్యము, దుప్పట్లు, పది రకాల నిత్యావసర



వస్తువులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా జూలియన్ రాజు మాట్లాడుతూ గిరిజనులను ఆదుకునేందుకు ప్రతి ఒక్కరు ముందుకు రావాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆషా సంస్థ ముఖ్య సలహాదారు డి. అమ్ములు రాజు, రమేష్, బ్రహ్మయ్య, వెంకటాచలం, ప్రసాద్, గోపి, ధరణి, గీత తదితరులు పాల్గొన్నారు.

## రాయలచెరువును సందర్శించిన కాంగ్రెస్ నేతలు

**శ్రీకాళహస్తి, మేజర్న్యూస్:** తిరుపతి జిల్లా సత్యవేడు నియోజకవర్గం కెవిబి పురం మండలం పాతపాలెం రాయలచెరువు ప్రమాదవశాత్తు కట్ట తెగిపోవడంతో తిరుపతి జిల్లా డీసీసీ అధ్యక్షులు బాలగురవం బాబు ఆధ్వర్యంలో కల్లతూరు గ్రామం, కలత్తూరు హరిజనవాడ ను సందర్శించి వారిని పరామర్శించారు. సంబంధిత అధికారులకు చరవాణి ద్వారా వెనువెంటనే సహాయక చర్యలు చేపట్టి నష్టపోయిన కుటుంబాలను



ఆర్థికంగా ఆదుకోవాలని కోరారు, చనిపోయిన పశుసంపదను చూసి తీవ్ర దిగ్భ్రాంతిని వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో శ్రీకాళహస్తి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ సమన్వయకర్త తలపా దామోదరం రెడ్డి, జిల్లా కోశాధికారి వేలు రెడ్డి, జిల్లా ఉపాధ్యక్షులు శబరి రాజన్ రెడ్డి, కెవిబి పురం మండల అధ్యక్షులు శివప్రసాద్, పిచ్చాటూరు మండల అధ్యక్షులు తిరుమల, శ్రీకాళహస్తి మండల అధ్యక్షులు సురేంద్ర రెడ్డి, శ్రీకాళహస్తి పట్టణ యువజన అధ్యక్షులు ఆంటోనీ, నాగలాపురం మండలం అధ్యక్షులు షణ్ముగం, రమేష్, గోపి, సురేంద్ర, సామ్రాట్, అజిత్, సౌందర్ రాజన్, సుమన్, తదితరులు పాల్గొన్నారు.

## ఫ్రెషర్స్ డే లో విశ్రాంత డిఎస్పి



**పుంగనూరు, మేజర్ న్యూస్:** శుభా రామ్ డిగ్రీ కాలేజీలో గురువారం జరిగిన ఫ్రెసెర్స్ డే కార్యక్రమంలో విశ్రాంత డీఎస్పీ, సీనియర్ టిడిపి నాయకులు సుకుమార్ బాబు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు లెక్చరర్లు డిగ్రీ కళాశాలకు ప్రహరీ గోడ ఇండోర్ స్టేడియం కావాలని సుకుమార్ బాబు దృష్టికి తీసుకువచ్చారు. ఈ విషయానికి స్పందించి ఆయన నియోజకవర్గ ఇన్చార్జ్ చల్లా రామచంద్రారెడ్డి, విద్యాశాఖ మంత్రి లోకేష్ దృష్టికి తీసుకువెళ్తామన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ రాశేఖర్, బసవరాజా ఉమెన్స్ జూనియర్ కాలేజ్ ప్రిన్సిపల్ గంగాధర్ నాయుడు, వైస్ ప్రిన్సిపాల్ హరిబాబు, పుదిపట్ల సర్పంచ్ రెడ్డప్ప రెడ్డి, ఆర్యవైశ్య తెలుగుదేశం నాయకులు రవికుమార్ విద్యార్థులు పాల్గొన్నారు.

## లోకేష్ పర్యటనలో ఎమ్మెల్సీ బల్లి



**గూడూరు, మేజర్‌న్యూస్:** నెల్లూరు జిల్లా పర్యటనకు వచ్చిన విద్యాశాఖ మంత్రి లోకేష్ బాబు పర్యటన సందర్భంగా ఎంఎల్‌సి బల్లి కళ్యాణ్‌చక్రవర్తి కలుసుకున్నారు. గురువారం ఉదయం కావలి నియోజకవర్గంలో దగదర్తి గ్రామంలో మరణించిన ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఆగ్రో ఇండస్ట్రీస్ డెవలప్మెంట్ కార్పొరేషన్ ఛైర్మన్ మాలేపాటి సుబ్బానాయుడు కుటుంబసభ్యులను రాష్ట్ర మానవ వనరుల అభివృద్ధి, ఐటి ఎలక్ట్రానిక్స్ , కమ్యూనికేషన్స్, రియల్ టైమ్ గవర్నెన్స్ శాఖ మంత్రి నారా లోకేష్‌తో కలిసి పరామర్శించారు. ఈ సందర్భంగా ఎంఎల్‌సి లోకేష్‌బాబుకు పలు సమస్యలపై మంత్రితో చర్చించినట్లు తెలిపారు.

## తెలుగు కార్తీక మాసం కృత్తిక



**కార్వేటినగరం మేజర్‌న్యూస్:** కుమారగిరిపై వెలసిన వల్లి దేవసేన సమేత సుబ్రహ్మణ్య స్వామి ఆలయంగా తెలుగు కార్తీక్ మాసం కృత్తిక సందర్భంగా గురువారం ఆలయంలో అభిషేకం ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఫలని మలై రాజ అవతారంలో స్వామివారు దర్శనం ఇస్తున్నారు. ఈ అపురూపమైన పలని దర్శన అవతారం భక్తులకు ఎంతో శ్రేష్ఠమైనది. స్వామి వారి దర్శనం మనకు పావనం, పాప విమోచనం,శుభ ప్రదం.భక్తులందరూ స్వామివారిని దర్శించుకుని స్వామివారి కృపకు పాత్రులు కాగలరని ఆశిస్తున్నాము. కృత్తిక అభిషేక మరియు ఉత్సవ ఉభయ దాతలైన రామిశెట్టి రాజశేఖర్ కుటుంబ సభ్యులు, ఉల్లం ముని ప్రసాద్ కుటుంబ సభ్యులకు ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు రాధాకృష్ణ యాదవ్, వినయ్, గోవింద స్వామి, తులసి, సెల్వీ, అమరావతి కమిటీ సభ్యులు భక్తులు మహిళలు పాల్గొన్నారు.

## తల్లిదండ్రుల సమావేశ

**యాదమరి, మేజర్‌న్యూస్:** యాదమరి మండలంలోని పెరుమాళ్ళ పెంట ఆదర్శ పాఠశాలలో తల్లిదండ్రుల సమావేశం నిర్వహించినట్లు ప్రధానోపాధ్యాయులు సి.రమేష్ తెలియజేసినారు. సమావేశంలో పాఠశాలలకు ప్రభుత్వం అందించే కాంపోజిట్ నిధులు నియమ నిబంధనలు ప్రకారం ఏలా వినియోగించాలి, అని తల్లిదండ్రులు ఉపాధ్యాయులు చర్చించినారు. ఈరోజు పాఠశాల శుభ దిన్ భోజనం ఛైర్మన్ రాజ శేఖర్ పిల్లలకు తల్లిదండ్రులకు అందించారు. వారికి పాఠశాల తరపున కృతజ్ఞతలు తెలియ జేసినారు. ఈ కార్యక్రమంలో టీచర్స్ మోహన్ కుమార్, నాగేశ్వర శెట్టి, మూర్తి, తల్లిదండ్రులు హిమవతి, మునేశ్వరి, రేష్మ, తేజా, దయ, సుజాత, రవి, ధనలక్ష్మి, అంగన్ వాడీ సిబ్బంది పాల్గొన్నారు.

## విద్యాభివృద్ధిపై తల్లిదండ్రులతో సమీక్ష



**తిరుపతి ఎడ్యుకేషన్ మేజర్‌న్యూస్ :** ఉపాధ్యాయు విద్యార్థులతో కలిసి విద్యాభివృద్ధి మరింత మెరుగైన ప్రగతిని సాధిస్తామని శ్రీవెంకటేశ్వర ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు జె.సంధ్య తెలిపారు. చూపి చావడి వద్ద గల టీటీడీకి చెందిన శ్రీవెంకటేశ్వర ఉన్నత పాఠశాలలో గురువారం విద్యార్థుల విద్యాభివృద్ధిపై ప్రధానోపాధ్యాయులు జె.సంధ్య అధ్యక్షతన తల్లిదండ్రులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎఫ్ఎ2 ప్రశ్న పత్రాలు తల్లిదండ్రులకు ఇచ్చి విద్యార్థుల విద్యాభివృద్ధిపై చర్చించారు. తల్లిదండ్రులు ఉపాధ్యాయులు కలిసి విద్యార్థులు విద్యాభివృద్ధికి కృషి చేయాలని కోరారు. ఈనెల పది నుంచి ప్రారంభం కానున్న ఎస్సీఎ 1 పరీక్షలు బాగా రాసేందుకు పిల్లలకు సరైన సమస్తే ఏర్పాటు చేయాలన్నారు. విద్యార్థులు టీవీ, సెల్ ఫోన్ వంటి వాటికి దూరంగా ఉండాలని, యూనిఫామ్ ధరించి విద్యార్థులను పాఠశాలకు పంపాలని తల్లిదండ్రులకు సూచించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఛైర్మన్ ఎం శివ, వైస్ ఛైర్మన్ జీవనజ్యోతి, తల్లిదండ్రులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## ప్రైవేట్ నీటిట్యాంకర్ల ద్వారా కోట్ల రూపాయలు దోచుకుంది మీరు కాదా



**పుంగనూరు మేజర్‌న్యూస్:** పట్టణంలోని సీనియర్ టిడిపి నాయకులు మధుసూదన్ రాయల్ గురువారం ఒక ప్రకటన విడుదల చేశారు. ఆ ప్రకటన ద్వారా నియోజకవర్గ ఎమ్మెల్యే పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, మిథున్ రెడ్డిలను ఈ విధంగా ప్రశ్నించారు. పుంగనూరు కు నీరిచ్చం పదుల సంఖ్యలో బోర్లు వేసాం అంటున్నారు. వాటిలో ఎన్ని బోర్లు పనిచేస్తున్నాయి. ఎన్ని మోటర్లు ఉన్నాయి ఒక్కసారి లెక్క చూద్దాం.. ఎన్ని అడుగులు బోర్లు వేశారు బిల్లులు ఎన్ని అడుగులకు పెట్టారు. మీరు బోర్లకు బిగించిన మోటర్లు ఒక కంపెనీ వి బిల్లు పెట్టింది మరో కంపెనీ మోటర్లు లకు, పుంగనూరు ప్రజల దాహం తీర్చడానికి పదుల సంఖ్యలో బోర్లు వేసినప్పుడు 2010 నుండి 2020 వరకు ప్రైవేట్ ట్యాంకర్ల ద్వారా నీటిని ఎందుకు సప్లై చేయాల్సి వచ్చింది. ప్రైవేట్ ట్యాంకర్ల ద్వారా కోట్ల రూపాయలు దోచుకుంది మీరు కాదా 2009 నుండి మీరే ఇప్పటివరకు ఎమ్మెల్యే 2014 నుండి మీ కుటుంబ సభ్యుల ఎంపీ రోడ్లు వేశామంటున్నారు. వేసి రెండు సంవత్సరాల గడవక ముందే కంకర తేలి పోయాయి. పుంగనూరు సుఅభివృద్ధి చేశాం అభివృద్ధి చేశామంటున్నారు ఎక్కడ అభివృద్ధి చేశారు. ఈ కార్యక్రమంలో వెంకటేష్, సుబ్రహ్మణ్యం, గంగరాజు, వెంకటరమణ, గంగరాజు, అనిల్, సయ్యద్, అఫ్రోజ్, నూర్ షా, సిద్ధన్న పాల్గొన్నారు.

# లోకేష్‌కు ధన్యవాదాలు తెలిపిన ఎమ్మెల్యే పాశిం



**గూడూరు, మేజర్‌న్యూస్:** గూడూరు నియోజకవర్గాన్ని నెల్లూరు జిల్లాలో కలిపేందుకు సూత్రప్రాయంగా ప్రభుత్వం నిర్ణయం తీసుకున్నందుకు తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి విద్యాశాఖ మంత్రి లోకేష్‌బాబుకు ఎమ్మెల్యే డాక్టర్ పాశిం సునీల్‌కుమార్ ధన్యవాదాలు తెలిపారు. గురువారం కావలి నియోజకవర్గం దగదర్తి మండల పర్యటనకు వచ్చిన లోకేష్‌ను ఎంఎల్ఏ పాశిం కలుసుకున్నారు. ఈ సందర్భంగా యువగళం పాదయాత్రలో గూడూరును నెల్లూరు జిల్లాలో కలుపుతామని ఇచ్చిన హామీని గుర్తు చేస్తూ నేడు కార్యరూపం దాల్చనున్న క్షణాల్లో లోకేష్‌బాబుకు ధన్యవాదాలు తెలిపినట్లు పేర్కొన్నారు. గూడూరును నెల్లూరు జిల్లాలో కలిపే ప్రతిపాదనలను లోరుప్‌బాబు మంత్రి వర్గం సమావేశంకు సిఫారసు చేసిన విషయం తెల్సిందే. వైసిపి ప్రభుత్వం అసంబద్ధంగా నిర్ణయం తీసుకోవడంపై అప్పట్లోనే తీవ్ర నిరసన తెలిపడం తెల్సిందే. దాంతోపాటు ఎన్నికల్లో కూడ జిల్లా పునర్విభజన అంశం ప్రధాన అజెండాగా సునీల్‌కుమార్ నియోజకవర్గ ప్రజలకు హామీ ఇచ్చారు. అధికారంలోకి వచ్చింది మొదలు పలు దఫాలు అసెంబ్లీ వేదికగా గూడూరును నెల్లూరులో కలపాలని డిమాండ్ చేశారు. దీంతో ప్రభుత్వం కూడ గత ప్రభుత్వ నిర్ణయాన్ని సమీక్షంచేందుకు మంత్రి వర్గ ఉప సంఘం వేసింది. ఇందులో గూడూరు నియోజకవర్గ అంశం ప్రధానంగా చర్చకు రావడం అందుకు అనుగుణంగా లోకేష్‌బాబు హామీ మేరకు ప్రతిపాదనలు సిద్ధం అయ్యాయని తెలిపారు.

## అభివృద్ధి ప్రణాళికలకు అనుగుణంగా కృషి చేయాలి



**గూడూరు మేజర్‌న్యూస్ :** ఐక్యరాజ్యసమితి రూపొందించిన లక్ష్యాలకు అనుగుణంగా గ్రామ పంచాయతీలలో 9 థీమ్‌లకు సంబంధించిన పంచాయతీ అభివృద్ధి సూచికలను మెరుగుపరచడంలో క్రియాశీలకంగా పనిచేయాలని గూడూరు డివిజనల్ డెవలప్మెంట్ అధికారి వాణి రెడ్డి పేర్కొన్నారు. గురువారం మండల పరిషత్ సమావేశ మందిరంలో పంచాయతీ సర్పంచులు, కార్యదర్శులు, మండల ప్రజా పరిషత్ అధ్యక్షులు, మండల పరిషత్ అభివృద్ధి అధికారుల సమావేశంలో పేర్కొన్నారు. డివిజన్‌లోని అన్ని మండలాలకు సంబంధించిన పంచాయతీ సర్పంచులు కార్యదర్శులు, మండల ప్రజా పరిషత్ అధ్యక్షులకు స్థానికీకరణ సుస్థిరాభివృద్ధి లక్ష్యాలకు సంబంధించిన విషయాలపై శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ శిక్షణా కార్యక్రమంలో గ్రామాలలో సామాజిక అభివృద్ధి సాధించినప్పుడే గ్రామాల అభివృద్ధి సాధ్యమవుతుందని ఈ దశగా అందరూ అధికారులు ప్రజాప్రతినిధులు కృషి చేయాలని సూచించారు. గ్రామ పంచాయతీలు మంచి ప్రగతిని సాధించేందుకు ప్రణాళికలను సిద్ధం చేసుకోవాలన్నారు. ఈ శిక్షణ కార్యక్రమంలో గూడూరు ఎంపీడీవో మధుసూదన రావు, బాలయపల్లి ఎంపిడిఓ నారాయణ, మనుబోలు ఎంపిడిఓ జలజాక్షి , చిల్లకూరు ఎంపిడిఓ గోపి, చిల్లకూరు, గూడూరు డిప్యూటీ ఎంపీడీవోలు అజీజ్, గోపి, కార్యదర్శులు ,పంచాయతీ సర్పంచులు పాల్గొన్నారు.

## వేద పారాయణదారుల నియామకంలో స్థానికులకు ప్రాధాన్యత ఇవ్వండి

**-తిరుపతి బ్రాహ్మణ పరిషత్ అధ్యక్షుడు రాజేష్ కుమార్ విజ్ఞప్తి**




**తిరుపతి సిటీ, మేజర్ న్యూస్:** తితిదే అనుబంధ ఆలయాలలో వేద పారాయణ దారుల ఉద్యోగ భర్తీకి గతంలో వచ్చిన ఆరో పణల దృష్ట్యా వాయిదా పడిన నియామకాలకు నవంబర్ 11న ఇంటర్వ్యూలు జరగనున్న నేపథ్యంలో స్థానిక తిరుపతి వేద పండితులకు ప్రాధాన్యత కల్పించాలని తిరుపతి బ్రాహ్మణ పరిషత్ అధ్యక్షుడు సంస్కార్ రాజేష్ కుమార్ టిటిడి యాజమాన్యానికి విజ్ఞప్తి చేశారు. గురువారం స్థానిక ప్రెస్ క్లబ్ నందు జరిగిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. టీటీడీ వేద సంస్కృతికి చేస్తున్న సేవలు చాలా గొప్పవని, బ్రాహ్మణులకు అండగా ఉంటూ వేద పరిరక్షణ చేస్తున్న తితిదే స్థానిక బ్రాహ్మణ వేద పండితుల బాధ అర్థం చేసుకుని అవకాశం కల్పించాలని అభ్యర్థించారు.తితిదే లాంటి సంస్థలలో చదువుకుని పట్టా తీసుకున్న స్థానిక వేద పండితులు ఇప్పటికే 35 ఏండ్ల వయస్సు పరిధిలో ఉన్నారు కాబట్టి, ఇప్పుడు అవకాశం ఇవ్వకపోతే వారికి తితిదేలో ఉద్యోగావకాశాలు దొరకవు. అలాగే తితిదే ఇదే పండితులకు సంభావన ఇస్తూ తాత్కాలికంగా ఉపయోగించుకున్నారు.కాబట్టి ఇప్పుడు వారికి ప్రాధాన్యత ఇవ్వాలని కోరారు.తెలంగాణ,తమిళనాడు ప్రభుత్వం వారు ఇచ్చిన నోటిఫికేషన్ లో ఆంధ్రప్రదేశ్ వారికి అవకాశం లేదు అని స్పష్టంగా ఇచ్చారు. కానీ మనం మాత్రం అందరికి అవకాశాలు ఇస్తున్నాం. బ్రాహ్మణ కుల వ్యవస్థను దేశ వ్యాప్తంగా గుర్తించిన తితిదే స్థానికతకు ప్రాధాన్యత ఇస్తే బాగుంటుందని స్థానిక ఆలయాలలో ఇప్పటికే వేద పారాయణదారులు లేకపోవడం, వీరికి అవకాశం ఇస్తే స్థానిక ఆలయాల్లో జరిగే పూజ విధానాలు అన్ని వీరికి తెలుసు కాబట్టి 700 పోస్టుల్లో 60 మందికి ప్రాధాన్యత ఇవ్వడం పెద్ద కష్టం కాదన్నారు.

## మితిమీరిన వేగం ప్రాణాలకు ఆగం : డిఎస్పీ



**పెళ్లకూరు, మేజర్‌న్యూస్ :** మితిమీరిన వేగం ప్రాణాలకు ఆగం అవుతుందని నాయుడుపేట డిఎస్పీ చెంచుబాబు అన్నారు.వేగ నియంత్రణ చర్యలో భాగంగా జిల్లా ఎస్పీ సుబ్బారాయుడు ఆదేశాల మేరకు మండలంలోని స్వర్ణముఖి అపార్ట్మెంట్ జాతీయ రహదారి పై వేగ నియంత్రణ చర్యలు చేపట్టారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నాయుడుపేట పూతలపట్టు 71 వ జాతీయ రహదారి పై రోడ్డు ప్రమాదాల వల్ల ఎంతో మంది జీవితాలు రోడ్డున పడ్డాయన్నారు.తమని నమ్ముకున్న కుటుంబాలను దృష్టిలో పెట్టుకొని వాహన చోదకులు డ్రైవింగ్ చేయాలన్నారు.ముఖ్యంగా ద్విచక్ర వాహన దారులు డ్రైవింగ్ చేసే సమయంలో తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలన్నారు.అదేవిధంగా మద్యం తాగి వాహనాలు నడపరాదన్నారు. జాతీయ రహదారిపై రోడ్డు వాహనాల వేగాన్ని నియంత్రించే చర్యలు తీసుకుంటామని ఇందులో భాగంగా గురువారం ఆయన అధునాతన పరికరంతో రహదారిపై వెళ్లే వాహనాల వేగాన్ని పరిశీలించారు. అయితే అత్యంత వేగంగా నడిచే వాహనాలకు ఫైన్ విధించబడుతుందని, ఇది ప్రమాదాల నియంత్రణ ప్రధాన లక్ష్యమని ఆయన స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో నాయుడు పేట రూరల్ సర్కిల్ ఇన్స్పెక్టర్ సంఘమేశ్వర్ రావు,స్థానిక ఎస్సై కె. నాగరాజు,దొరవారి సత్రం ఎస్సై అజయ్, ఓజిలి ఎస్సై కుర్రా శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

## నూరు శాతం ఫలితాలు సాధించాలి



**వాకాడు, మేజర్‌న్యూస్:** మండలంలో ఎస్ఎస్‌సి ఫలితాల్లో నూరు శతం రావాలని డిప్యూటీ డిఇఓ సంపత్ తెలిపారు. గురువారం మండల కేంద్రమైన వాకాడు ఎస్ఏఎల్‌సి ఈఎఫ్ ప్రభుత్వ పాఠశాలను డిప్యూటీ డిఇఓ సంపత్ సందర్శించారు. ఈ సందర్భంగా పాఠశాలల్లోని రిజిస్టర్లను పరిశీలించారు, ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పాఠశాలలోని ఉపాధ్యాయులు విద్యార్థులకు అర్థమయ్యే రీతిలో క్షుణ్ణంగా పాఠాలు చెప్పాలని, హోమ్ వర్క్ కూడా విద్యార్థులకు అనుకూలతను బట్టి ఇవ్వాలని సూచించారు, పాఠాలు పూర్తయిన రెండవ సారి కూడా రివ్యూ చేయాలని సూచించారు, ఉపాధ్యాయులు పాఠశాల టైం కి రావాలన్నారు. మధ్యాహ్న భోజనంను పిల్లల్ని అడిగి వివరాలు అడిగి తెలుసుకున్నారు, ప్రభుత్వం ఇస్తున్న మెనూ నిబంధనలకు అనుగుణంగా భోజనం తో పాటు కూరలు మంచిగా ఉన్నాయా, లేదా విద్యార్థులు అడిగి తెలుసుకున్నారు. ఆయన వెంట ఎం ఈ ఓ లు ఆనంద్, నసీం అలి, ప్రధానోపాధ్యాయులు ప్రవీణ్ కుమార్, పాఠశాల ఉపాధ్యాయులు విద్యార్థులు, ఉన్నారు.

## కృష్ణాపురం జలాశయం నుంచి నీటి విడుదల

కార్వేటినగరం (మేజర్ న్యూస్): కార్వేటి నగరం మండలం అమ్మపల్లి పంచాయతీలో ఉన్న కృష్ణాపురం జలాశయంలో నీటి ప్రవాహం ఎక్కువగా ఉండడంతో రాత్రి 9 గంటల పైన గేట్లు ద్వారా నీటిని విడుదల చేస్తున్నట్లు జలాల శాఖ అధికారి భాస్కర్ రాజీవ్ తెలిపారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ కృష్ణాపురం జలాశయంలో ఎప్పటికప్పుడు పరిశీలిస్తున్నట్లు తెలిపారు. ఇటు తమిళనాడు పోలీసులు, ఆంధ్ర పోలీసులు గట్టి బందోబస్తు నిర్వహిస్తున్నారు.

## ఓలూరు రాయలచెరువు తెగిపోవడంపై తిరుపతి ఎంపీ ఆందోళన

**తక్షణ సహాయక చర్యలకు రూ.20లక్షల ఎంపీ నిధులు విడుదల**

**తిరుపతి రెవెన్యూ, మేజర్‌న్యూస్:** తిరుపతి జిల్లా సత్యవేడు నియోజక వర్గంలోని కేవీబీపురంమండలం ఓలూరు రాయల చెరువు తెగిపోవడంతో పరిసర గ్రామాలైన కలత్తూరు, కలత్తూరు హరిజనవాడ, పాత పాలెం గ్రామాలు నీటిముని గాయి. ఈ ఘటనపై తిరుపతి ఎంపీ మద్దిల గురుమూర్తి తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు. ప్రస్తుతం పార్లమెంటు స్టాండింగ్ కమిటీ సమావేశాల్లో పాల్గొనేం దుకు ఢిల్లీలో ఉన్న ఎంపీ వెంటనే స్పందించారు. తిరుపతి జిల్లా కలెక్టర్ తో మాట్లాడి పరిస్థితిని తెలుసుకున్నారు. కలెక్టర్‌కి తగిన సహాయక చర్యలు తక్షణమే చేపట్టాలని సూచించారు. స్థానిక ఆర్డీవోతో కూడా మాట్లాడిన ఎంపీ, తక్షణ సహాయక చర్యలకు గాను ఎంపీ నిధుల నుండి రూ.20లక్షలు మంజూరు చేస్తున్నట్టు ప్రకటించారు. పోలీసు, అగ్నిమాపక శాఖల అధికారులు వెంటనే స్పందించి ప్రజలను సురక్షిత ప్రదేశాలకు తరలించాలని ఆదేశించారు. గ్రామాల్లో తాత్కాలిక శిబిరాలు ఏర్పాటు చేసి ప్రజలకు ఆహారం, తాగునీరు, వైద్య సదుపాయాలు అందేలా చూడాలని సూచించారు. నీటిమునిగిన ప్రాంతా ల్లో పరిశుభ్రతచర్యలు తీసుకుని అంటువ్యాధులు ప్రబలకుండా చూడాలని అధికారులను ఆదేశించారు. ఈ విపత్తు కారణంగా నష్టపోయిన ప్రతి కుటుంబానికి రూ.5లక్షల నష్టపరిహారం ఇవ్వాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ప్రజలు భయ పడకుండా అధికారుల సూచనలు పాటిస్తూ సురక్షిత ప్రదేశా ల్లో ఉండాలని ఎంపీ విజ్ఞప్తి చేశారు. పరిస్థితిని నిరంతరం పర్యవేక్షిస్తూ, అవసర మైన సహాయం అందించేలా ఎంపీ గురుమూర్తి చర్యలు తీసుకుంటున్నారు.



## డిప్యూటీ సీఎం పవన్ పర్యటనపై ఎమ్మెల్యే అమర్ సమీక్ష

**పలమనేరు, మేజర్‌న్యూస్:** ఈనెల 9న చిత్తూరు జిల్లాలోని పలమనేరులో జరగనున్న ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ పర్యటనకు సంబంధించి ఎమ్మెల్యే అమర్నాథ్ రెడ్డి గురువారం అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఆయన అటవీ, పంచాయతీరాజ్ శాఖ అధికారులతో సమావేశమై చర్చించారు. 9వ తేదీ ఆదివారం డిప్యూటీ సీఎం తిరుపతి నుంచి పలమనేరుకు చేరుకున్న అనంతరం షెడ్యూల్ మేరకు చేపట్టనున్న కార్యక్రమాల వివరాలను అధికారులను ఆయన అడిగి తెలుసుకున్నారు. ఆరోజు ఉదయం 10 గంటలకు ముసలిమడుగు సమీపంలోని హెలిపాడ్ వద్దకు చేరుకున్న అనంతరం డిప్యూటీ సీఎంకు గజమాల తో స్వాగత ఏర్పాట్లు ఉంటాయని ఎఫ్ఆర్వో నారాయణ వివరించారు. అనంతరం శిలాఫలకం ప్రారంభోత్సవం ఎలిఫెంట్ ఎన్క్లోజర్స్ లో ఏనుగుల విన్యాసాలు వీక్షించిన తర్వాత మావటిలు సిబ్బందితో చర్చిస్తారు. అక్కడినుంచి ఎలిఫెంట్ క్రాల్ సందర్శన, అకిరామియా ప్లాంట్లో చెట్లు నాటడం జరుగుతుందని తెలిపారు. తదనంతరం రైతుల తో రచ్చబండ కార్యక్రమం చివరగా అన్ని శాఖల అధికారులతో సమీక్ష చేయనున్నారని ఎమ్మెల్యేకు వివరించారు. నియోజకవర్గంలో ప్రతిష్టాత్మకంగా జరుగు తున్న ఈ కార్యక్రమాన్ని అధికారులు విజయవంతం చేయాలని ఆయన సూచించారు. ఇలా ఉండగా నియోజక వర్గంలో నెలకొన్న సమస్యలు పెండింగ్ పనులకు సంబంధించి ఏదేని సమాచారం ఉంటే అధికారులు తెలియజేస్తే డిప్యూటీ సీఎం దృష్టికి తీసుకెళ్తానని ఆయన వారికి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ రాజ్ శాఖ జిల్లా, నియోజకవర్గ అధికారులు పాల్గొన్నారు.



## వెంకటప్పనాయుడు చెరువు మరమ్మత్తులను వేగవంతం చేయండి

**ఎమ్మెల్యే గురజాల జగన్ మోహన్**



**చిత్తూరు ప్రతినిధి, మేజర్‌న్యూస్:** చిత్తూరు రూరల్ మండలం వెంకటప్పనాయుడు చెరువు మరువ నీటి ప్రవాహాన్ని ఎమ్మెల్యే గురజాల జగన్ మోహన్ పరిశీలించారు. గురువారం మధ్యాహ్నం కురిసిన వర్షానికి వెంకటప్ప నాయుడు చెరువు నిండి మొరవ నీరు ఉధృతిగా ప్రవహించడంతో.. మధ్యలో పంట పొలాలు మీదుగా ఏనుగుంటపల్లి గ్రామంలో నివాసాల వద్దకు చేరింది. మార్గమధ్యంలో రహదారులపై నీరు ప్రవహించడంతో రాకపోకలకు ఇబ్బంది కలిగింది. దీంతో ఎమ్మెల్యే గురజాల జగన్ మోహన్ గురువారం సాయంత్రం వెంకటప్ప నాయుడు చెరువు మొరవను పరిశీలించారు. నీటి మునిగిన పంట పొలాలను, దారులను పరిశీలించి గ్రామస్తులతో మాట్లాడారు. మొరవనీరు పంట పొలాలు, ఇళ్లలోకి రాకుండా తగిన చర్యలు తీసుకోవాలని ఇరిగేషన్ అధికారులను ఆదేశించారు. అప్రమత్తంగా ఉండాలని గ్రామస్తులకు సూచించారు. కార్యక్రమంలో ఇరిగేషన్ డీఈ కృష్ణమూర్తి, తెదేపా నాయకులు కాజూరు బాలాజీ, జి.సురేష్ తదితరులు పాల్గొన్నారు.



## గురుదక్షిణామూర్తికి విశేష పూజలు

**శ్రీకాళహస్తి అర్బన్, మేజర్‌న్యూస్:** శ్రీకాళహస్తీశ్వరాలయంలో వెలసిన గురుదక్షిణామూర్తి స్వామికి గురువారం విశేష పూజలు నిర్వహించారు. దక్షిణా మూర్తికి చందన, తైలాలు, క్షీరోధకాల తో అభిషే కాలు జరిపారు. అనంత రం విశేష పూమాలి కలతో అలంకరణ లు చేశారు. హారతు లు ఇచ్చి నైవేద్యాలు న మర్పించారు. భక్తులు పెద్ద సంఖ్య లో పాల్గొని స్వామి వారిని దర్శించుకు న్నారు.



## శివయ్య సేవలో తెలంగాణ హైడ్రా కమిషనర్

**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** శ్రీకాళహస్తీశ్వర స్వామి దేవస్థానంనకు తెలంగాణ రాష్ట్ర హైడ్రా కమిషనర్ రంగనాథ్ గురువారం సతీసమేతంగా విచ్చేశారు. శ్రీ జ్ఞాన ప్రసూనాంబికా దేవి సమేత శ్రీకాళహస్తీశ్వరస్వామి వారి సేవలో పాల్గొ న్నారు. వారిని ధర్మకర్తల మండలి అధ్యక్షుడు కొట్టే సాయి సాదరంగా స్వాగతం పలికారు, శ్రీ జ్ఞానప్రసూనాంబికా సమేత శ్రీకాళహస్తీశ్వర స్వామి ప్రత్యేక దర్శనం చేయించారు. దర్శనం అనంతరం వేదపండితులు వేద మంత్రాలతో ప్రత్యేక ఆశీర్వ చనాలు అందించారు. సందర్భంగా దేవస్థానం చైర్మన్ కొట్టే సాయి స్వయంగా వాయు లింగేశ్వరుని తీర్థప్రసా దాలు, చిత్రపటం. శేషవస్త్రం అంద జేశా రు. ఈ కార్యక్రమం లో ఏఈఓ మోహన్ ఆలయ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.



## ఇంకుడు గుంత... తీరని చింత.!!

**బిల్లులు అందక.. నిర్మాణాలు సాగక.. నీరు గారుతోన్న లక్ష్యం..!?**

**చిట్టమూరు, మేజర్‌న్యూస్:** ప్రతి నీటి బొట్టు భూగర్భంలో ఇంకెందుకు ప్రభుత్వం చేపట్టిన ఇంకుడుగుంతల కార్యక్రమం ఆరంభశూరత్వంగా మారింది. ప్రజాప్రతినిధులు, అధికారుల భాగస్వామ్యంతో మొదట్లో ప్రజాచైతన్యం వెల్లివిరిసింది. ఉపాధి హామీలో నిధులు కేటాయించడంతో పేదలు సైతం ఇంకుడు గుంతలు నిర్మించుకుని ఆదర్శంగా నిలి చారు. బిల్లులు చెల్లింపులో జాప్యం, ఇతర కార ణాలతో ప్రస్తుతం ఇంకుడు గుంతలు నిర్మాణా లు ముందుకు సాగడం లేదు. పల్లెల్లో ఎక్కడి కక్కడే మురుగునీరు నుంచి దుర్గంధం వెదజల్లు తోంది. వానాకాలంలో ఇంటికో ఇంకుడు గుంత నిర్మించుకోవాలని అధికారులు హడావిడి చేశారు. ప్రస్తుతం ఆరు నెలలుగా ఆ ఊసే కనిపించడం లేదు.దీంతో పల్లెల్లో మురుగు, వర్షపునీరు రహదారులపై చేరి అపరిశుభ్ర వాతావరణం దర్శనమిస్తోంది. వర్షం నీరు వృథాగా పోతోంది. భూగర్భ జలాలను పెంపొందించి వృధా నీటికి అడ్డుకట్ట వేసేందుకు ఇంకుడు గుంతలు నిర్మాణాలకు జాతీయ ఉపాధి హామీ గ్రామీణ పథకంలో నిధులు మంజూరు చేశారు. జాబ్‌కార్డు ఉన్న ప్రతి కుటుంబానికి అనుమతి ఇచ్చారు. గ్రామాల్లో ఇంకుడు గుంతలపై అవగాహన కల్పించారు. పల్లెల స్వచ్ఛత కోసం ప్రజాప్రతినిధులు, అధికారుల చొరవతో నిర్మాణాలు చేపట్టినా బిల్లులు అందకపోవడంతో లక్ష్యం నెరవేరడం లేదు. మండలంలో సుమారు 500 వరకు ఇంకుడుగుంతలు ప్రతిపాదించగా వాటిలో 300 వరకు పూర్తయ్యాయి. కొన్ని నిర్మాణ దశలో ఉన్నాయి. బహిరంగ మలవిసర్జన రహిత మండలాల సాధనలో ఇంటింటికి వ్యక్తిగత మరుగుదొడ్డితో పాటు ఇంకుడుగుంత తవ్వుకోవాలన్న ప్రభుత్వ సంకల్పానికి అనేక అడ్డంకులు ఎదురవుతున్నాయి. 300కుపైగా నిర్మాణాలు జరిగిన ఇంకుడుగుంతలకు సంవత్సరంకు పైగా నిధులు మంజూరు కాకపోవడంతో లబ్ధిదారులు అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. దీంతో సంపూర్ణ పారిశుద్ధ్య నివారణలో కీలకమైన ఇంకుడుగుంతల లక్ష్యం నెరవేరడం లేదు.ఒక్కొక్క ఇంకుడు గుంతకు రూ.6వేలు వరకు నిధులు మంజూరు చేస్తుండగా 300పైగా పూర్తయిన ఇంకుడు గుంతలకు రూ.18లక్షలు వరకు ఖర్చయ్యాయి. అవి ఇప్పటివరకు విడుదల కాకపోవడంతో లబ్ధిదారుల్లో అయోమయం నెలకొంది. ప్రస్తుతం పెరిగిన ముడి సరుకుల ధరలకు అనుగుణంగా వ్యయాన్ని పెంచి ఇవ్వాల్సి ఉన్నా అధికారుల పర్యవేక్షణ కొరబడింది. గ్రామాల్లో చేతిపంపులు, ప్రభుత్వ కార్యాలయాల్లోని ఆవరణంలో ఇంకుడు గుంతలు నిర్మించుకోవాలనే నిబంధనలు అమలుకు నోచుకోవడం లేదు.ఎవరైనా స్వచ్ఛందంగా తవ్వుకునేందుకు ముందుకు వచ్చినా బిల్లులు రాకు వెనక్కి తగ్గుతున్నారు. ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ చూపితే సంకల్పం నెరవేరుతుంది.



**చెల్లింపులో జాప్యం నిజమే : ఏపీఓ షీలా....** గతంలో ప్రజా ప్రతినిధుల సహకారంతో ఇంకుడుగుంతల తవ్వకాలపై అవగాహన కల్పించాం. గతంలో నిర్మించిన వాటికి బిల్లు చెల్లింపులో కొంత జాప్యం జరుగు తుంది. సంవత్సరంకు పైగా బిల్లులు అందలేదు. ప్రజా ప్రతినిధుల సహకా రం తీసుకుంటాం. అసం పూర్తిగా ఉన్న వాటిని పూర్తి చేస్తాం. కొత్తగా కావాలంటే మంజూరు ఇస్తున్నాం.



# నరువి హాస్పిటల్లో అరుదైన శస్త్ర చికిత్స

## 64 ఏళ్ల వృద్ధుడికి కాలేయం మార్పిడి విజయవంతం

### హాస్పిటల్ చైర్మన్ డాక్టర్ జి.వి.సంపత్ వెల్లడి

**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** వెల్లూరులోని నరువి హాస్పిటల్లో అరుదైన శాస్త్ర చికిత్సను వైద్యులు విజయవంతంగా పూర్తి చేశారు. పనిచేయని కాలేయంతో అనారోగ్యం బారిన పడిన 64ఏళ్ళ ఓ వృద్ధుడు వైద్యం కోసం ఆశ్రయించగా స్పందించిన నరువి హాస్పిటల్ వైద్యులు ఆధునిక టెక్నాలజీతో శస్త్రచికిత్స చేసి కాలేయం అమర్చి వృద్ధుడు ప్రాణాన్ని కాపాడారు. కాలేయం మార్పిడితో శస్త్రచికిత్స విజయవంతంగా నిర్వహించి రికార్డు సృష్టించినట్లు హాస్పిటల్ చైర్మన్ జి.వి.సంపత్ వెల్లడించారు. ఆయన మాట్లాడుతూ ఏపీలోని నెల్లూరు జిల్లాకు 64 ఏళ్ల వ్యక్తి కాలేయం దెబ్బతిని ప్రాణాపాయ స్థితిలో వెల్లూరులోని నరువి హాస్పిటల్లో చికిత్స కోసం చేరారు. హాస్పిటల్‌లోని గ్యాస్ట్రోఇంటెస్టినల్ సర్జరీ విభాగం వైద్యులు పరీక్షించగా, అతని కాలేయం పూర్తిగా పనిచేయడం లేదని గుర్తించారు. అతనికి కాలేయ మార్పిడి శస్త్రచికిత్స చేయాల్సిన అవసరం ఉందని తెలుసుకున్నారు. తమిళనాడు ప్రభుత్వ అవయవ దాన నియంత్రణ సంస్థలో అవయవ మార్పిడి శస్త్రచికిత్సకు నరువి హాస్పిటల్ లైసెన్స్ పొందారు. ఆ సంస్థ ద్వారా అవయవాలను పొందేందుకు నమోదు చేసుకుంది. ఈ నేపథ్యంలో చెన్నైలోని ఓ ప్రైవేట్ హాస్పిటల్‌లో చికిత్స పొందుతున్న 24 ఏళ్ల యువకుడు రోడ్డు ప్రమాదంలో తీవ్రంగాగాయపడి బ్రెయిన్ డెడ్ అయినట్లు గుర్తించారు. అతని కుటుంబ సభ్యులు యువకుడి అవయవాలను దానం చేయడానికి నిర్ణయించుకున్నారు. ఆ యువకుడి కాలేయాన్ని 'గ్రాన్స్‌టాన్' ద్వారా నరువి హాస్పిటల్‌కు అందించారు. ఆ యువకుడి కాలేయాన్ని చెన్నై నుంచి సురక్షితంగా నరువికి తీసుకువచ్చి 64 ఏళ్ళ వృద్ధుడికి విజయవంతంగా అమర్చారు. నరువి హాస్పిటల్‌లో కాలేయ మార్పిడి శస్త్రచికిత్స బృందం, డాక్టర్ సునీల్, డాక్టర్ భరత్ నేతృత్వంలో 12 మందితో కూడిన వైద్య బృందం కాలేయ మార్పిడి శస్త్రచికిత్సను విజయవంతంగా చేపట్టారు. ఆపరేషన్ తర్వాత 21 రోజులు వృద్ధుడిని ఐసియులో ఉంచి చికిత్స అందించారు. అవయవదానం మార్పిడి 'గ్రాన్స్‌టాన్' ద్వారా మొదటిసారిగా నరువి హాస్పిటల్‌లో కాలేయ మార్పిడి శస్త్రచికిత్స విజయవంతంగా నిర్వహించామని ఆయన తెలియజేశారు.



# రిజిస్ట్రార్ పై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేయాలి

**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** ఎస్వీయూ రిజిస్ట్రార్ భూపతినాయుడు, ఎస్ఓ మోహన్ నాయుడులపై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేయాలని వైఎస్సార్‌సీపీ ఎస్వీయూ విద్యార్థి విభాగం అధ్యక్షులు ఎం.ప్రేమ్‌కుమార్ డిమాండ్ చేశారు. ఈ మేరకు ఎస్వీయూ పోలీస్ స్టేషన్లో గురువారం పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఆయన మీడియాతో మాట్లాడుతూ వర్సిటీలో ఇటీవల జరిగిన ర్యాగింగ్ ఘటనలో ప్రమేయం ఉన్న పిహెచ్డి, విద్యార్థులను సస్పెండ్ చేయాలని విద్యార్థి సంఘాల నాయకులు రిజిస్ట్రార్ చాంబర్ ముందు ధర్నా నిర్వహించారని తెలిపారు. ధర్నాలో పాల్గొన్న విద్యార్థి నాయకులపై తప్పుడు కేసులు నమోదు చేశారని, తాను ధర్నా స్థలానికి చేరుకునే సమయానికి డిఎస్పీ పరిస్థితిని సద్దుమణిగించారని చెప్పారు. కానీ రిజిస్ట్రార్ తనకు ఎలాంటి సంబంధం లేకపోయినా, తన అనుచరుడైన ఎస్ఓ మోహన్ నాయుడుతో కలిసి తనపై కేసు పెట్టారని ఆవేదన వ్యక్తం చేశారు. తాను దళితుడిననే భావనతో చేసిన వివక్ష చర్యగా భావిస్తున్నానని, గతంలో దళిత విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలను అనేకసార్లు ఆయన దృష్టికి తీసుకెళ్లినందువల్ల దళిత నాయకుడైన తనను దుర్భాషలాడి దళితుడివి ఎలా నిలబడగలవు అంటూ నా మీద తప్పుడు కేసు పెట్టించడం దారుణమన్నారు. దళిత విద్యార్థుల సమస్యలు పరిష్కరించండి అని అడగడమేనా తాను చేసిన తప్పా అంటూ ఆవేదన వ్యక్తం చేశారు. ఫిర్యాదు చేసిన వారిలో విద్యార్థి సంఘం నాయకులు ఉన్నారు.





# ముంపు ప్రభావిత ప్రాంతాల్లో ఎస్పీ పర్యటన

## సహాయక చర్యలు ముమ్మరం

**కేవీబీ.పురం, మేజర్‌న్యూస్:** తిరుపతి జిల్లా కేవీబీ.పురం మండలం పాతకాలువ రాయల చెరువు గండి పడి, కలత్తు గ్రామంలో నీరు ఉధృతంగా ప్రవేశించిన ఘటన ఈ రోజు ఉదయం సుమారు 5 గంటల సమయంలో చోటుచేసుకుంది. ఈ అనుకోని ఘటనతో గ్రామంలో నీరు మునిగిపోవడంతో జనజీవనం తాత్కాలికంగా అస్తవ్యస్తమైంది. సమాచారం అందిన వెంటనే పుత్తూరు సబ్ డివిజన్ డీఎస్పీ రవికుమార్ సీఐలు, ఎస్ఐలు కేవీబీ పురం, సత్యవేడు, పిచ్చాటూరు పోలీస్ స్టేషన్ల సిబ్బంది హుటాహుటిన ఘటనాస్థలానికి చేరుకొని, గ్రామస్తుల సహాయంతో సహాయక చర్యలను ముమ్మరం చేశారు తదుపరి జిల్లా ఎస్పీ ఎల్.సుబ్బరాయుడు, ఐపీఎస్., ఘటన స్థలానికి చేరుకొని పరిస్థితిని ప్రత్యక్షంగా పరిశీలించారు. గ్రామ ప్రజలతో మాట్లాడి వివరాలు తెలుసుకొని, పోలీస్ అధికారులు ఇతర శాఖల సిబ్బందితో కలిసి సహాయక చర్యలను సమన్వయంతో పర్యవేక్షించారు. ఎస్పీ పోలీస్ సిబ్బందికి ఆదేశిస్తూ "ఎప్పటికప్పుడు నీటి మట్టం మార్పులను గమనిస్తూ, అవసరమైతే వెంటనే గ్రామ ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించాలి. సహాయక చర్యల్లో ఎటువంటి ఆలస్యం లేకుండా ప్రజల రక్షణకు ప్రాధాన్యత ఇవ్వాలని ఆదేశించారు. ఘటన జరిగిన వెంటనే పోలీసులు గ్రామస్థులు సమన్వయంతో పనిచేయడం వల్ల ఎటువంటి ప్రాణ నష్టం జరగలేదు. దాదాపు 500 గృహాలు నీటమునిగే పరిస్థితులు ఏర్పడినా, సమయోచిత చర్యలతో ప్రజలను సురక్షితంగా తరలించగలిగాం. పశువుల నష్టం జరిగిన చోట తక్షణ సాయ చర్యలు చేపట్టబడుతున్నాయి. ప్రస్తుతం జిల్లా కలెక్టర్ ఆధ్వర్యంలో అన్ని శాఖలు సమన్వయంతో పునరావాస చర్యలు వేగవంతంగా కొనసాగుతున్నాయని తెలిపారు. ఎస్పీ ప్రజలను అప్రమత్తంగా ఉండాలని సూచిస్తూ "ప్రభుత్వం పోలీస్ శాఖలు ప్రజల భద్రత కోసం పూర్తిస్థాయి సన్నద్ధతతో పనిచేస్తున్నాయి. ఎవరు ఆందోళన చెందవలసిన అవసరం లేదు. అధికారుల సూచనల ప్రకారం సహాయక బృందాలకు సహకరించాలని తెలిపారు. జిల్లా పోలీస్ శాఖ ప్రజలకు సూచనలు ముంపు నీరు అధికంగా ఉన్న ప్రాంతాల్లో వెళ్లకూడదు. చెరువులు, వాగులు, వంకల సమీపంలో నివసించే ప్రజలు ప్రత్యేక జాగ్రత్తలు పాటించాలి. అధికారుల సూచనలు, హెచ్చరికలను తప్పనిసరిగా పాటించాలి. సహాయక బృందాల మార్గదర్శకత్వంలో సురక్షిత ప్రాంతాలకు తరలించాలి. వదంతులు లేదా అసత్య సమాచారాన్ని నమ్మకూడదు:బీ ధృవీకరించిన సమాచారాన్నే విశ్వసించాలి. అత్యవసర పరిస్థితుల్లో డయల్ 112 ద్వారా వెంటనే పోలీసులను సంప్రదించాలని విజ్ఞప్తి.

# ఎస్వీయూ ప్రొఫెసర్ విశ్వనాథరెడ్డి సస్పెండ్

**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** ఎస్వీయూలో ర్యాగింగ్‌కు పాల్పడిన సైకాలజీ విభాగ అధిపతి విశ్వనాథరెడ్డిని సస్పెండ్ చేశామని రిజిస్ట్రార్ మాదాల భూపతి నాయుడు ఒక ప్రకటనలో తెలిపారు. గత కొద్ది రోజులుగా విశ్వవిద్యాలయంలో జూనియర్ విద్యార్థినిలపై రాగింగ్ చేస్తున్నట్లు వచ్చిన ఆరోపణలపై విచారణ చేపట్టామని తెలిపారు. విచారణలో వచ్చిన ఆరోపణలు వాస్తవమని గ్రహించి ఉన్నత అధికారులు ఆదేశాల మేరకు ఆయనను సస్పెండ్ చేశామని వెల్లడించారు. వర్సిటీలో ర్యాగింగ్‌కు తావులేదని, వర్సిటీ ప్రతిష్టకు ఎవరైనా భంగం కలిగిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. భవిష్యత్‌లో ఇలాంటి ఘటనలకు వర్సిటీలో తావులేదని చెప్పారు. ఈ ఘటనపై ఇప్పటికే నిపుణుల కమిటీని ఏర్పాటు చేశామని తెలియజేశారు. వర్సిటీ అభివృద్ధే లక్ష్యంగా తాము పనిచేస్తు న్నామని తెలిపారు. వర్సిటీ అభివృద్ధికి ప్రభుత్వం తమకు అన్ని విధాలుగా సహకారం అందిస్తుందని తెలియజేశారు. కొంతమంది కావాలని పనికట్టుకుని యూనివర్సిటీపై దుష్ప్రచారాలు చేస్తున్నారని ఇలాంటి పద్ధతిని మార్చుకోవాలని సూచించారు.

సూర్య ఎఫెక్ట్

# ఆస్టర్ నారాయణాద్రిలో విజయవంతమైన ఓవరియన్ క్యాన్సర్ శస్త్రచికిత్స

## 72 ఏళ్ల మహిళకు తిరిగి జీవితం

తిరుపతి బ్యూరో, మేజర్‌న్యూస్: తిరుపతిలోని ఆస్టర్ నారాయణాద్రి ఆసుపత్రిలో అరుదైన వైద్య విజయం నమోదైంది. 72 ఏళ్ల ఓ మహిళకు ఓవరియన్ క్యాన్సర్ కారణంగా ప్రాణాపాయం ఏర్పడగా, ఆస్టర్ నారాయణాద్రి వైద్య బృందం హెచ్ఐపిఇసి అనే ఆధునిక శస్త్రచికిత్స ద్వారా విజయవంతంగా చికిత్స అందించింది. గురువారం పత్రికా విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు ఈ సందర్భంగా డా. సాయికృష్ణ రెడ్డి(సర్జికల్ గ్యాస్ట్రోఎంటరాలజిస్ట్ మాట్లాడుతూ హెచ్ఐపిఇసి అనేది అత్యాధునిక క్యాన్సర్ చికిత్సా పద్ధతి. ఇందులో శస్త్రచికిత్స అనంతరం కీమోథెరపీ మందులను వేడి రూపంలో నేరుగా కడుపులో ప్రవేశపెట్టి, మిగిలిన సూక్ష్మ క్యాన్సర్ కణాలను నాశనం చేస్తుంది. ఇది క్యాన్సర్ తిరిగి రావడాన్ని అరికట్టడంలో ఎంతో ప్రభావంతమైన పద్ధతి. వృద్ధాప్యంలో ఇలాంటి సవాళ్లతో కూడిన శాస్త్రచికిత్సలను, మా సర్జికల్ ఆంకాలజీ, సర్జికల్ గ్యాస్ట్రోఎంటరాలజీ, మెడికల్ ఆంకాలజీ, అనస్థీషియా, మరియు క్రిటికల్ కేర్ విభాగాల సమన్వయంతో ఈ ఆపరేషన్ విజయవంతంగా పూర్తి చేయగలిగాం. ప్రస్తుతం రోగి పూర్తిగా కోలుకున్నారు అని తెలిపారు. డా. సునంద కుమార్ రెడ్డి (మేనేజింగ్ డైరెక్టర్ మాట్లాడుతూ హెచ్ఐపి ఇ సి సర్జరీలను మదర్ సర్జరీఅని పిలుస్తారు. ఇది అత్యంత క్లిష్టమైన, ఆధునిక పద్ధతి. దేశంలోని ప్రతి ఆసుపత్రిలో ఈ సదుపాయం అందుబాటులో ఉండదు. అయితే ఆస్టర్ డి ఎం హెల్త్ కేర్ నెట్‌వర్క్ ద్వారా మేము ఇతర ఆస్టర్ ఆసుపత్రులనుంచి అవసరమైన హైఎండ్ మెషీన్లను తీసుకుని ఇలాంటి శస్త్రచికిత్సలను తిరుపతిలోనే చేయగలుగుతున్నాం. దీని వల్ల రాయలసీమ ప్రజలకు మెట్రో స్థాయి చికిత్స అందుబాటులోకి వచ్చింది అన్నారు. డా. శ్రీధర్ ముని (చీఫ్ ఆపరేటింగ్ ఆఫీసర్– మాట్లాడుతూ "ఆస్టర్ నారాయణాద్రి ఆసుపత్రిలో ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంతో పాటు ప్రజలకు అందుబాటులో ఉండే వైద్య సేవలే మా ప్రత్యేకత. కొన్ని కేసుల్లో సీఎంఆర్ఎఫ్ ఫండ్ ఇతర పథకాల ద్వారా కూడా రోగులకు సహాయం అందిస్తున్నాం. అత్యుత్తమ వైద్య బృందం, క్రిటికల్ కేర్ విభాగం సమన్వయంతో రాయలసీమలో అన్ని రకాల క్లిష్టమైన కేసులను విజయవంతంగా నిర్వహిస్తున్నామని వివరించారు. ఈ కార్యక్రమంలో డా. ప్రసాద్, డా. ప్రతిమ, డా. శ్రీకాంత్ ఆసుపత్రి వైద్య బృందం పాల్గొన్నారు.



# అంతర్ కళాశాల పోటీలలో విద్యార్థుల ప్రతిభ



**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** ఎస్వీయూ ఇటీవల నిర్వహించిన అంతర్ కళాశాలల క్రీడా పోటీలలో ఎస్వీ డబ్ల్యు డిగ్రీ, పీజీ కళాశాల విద్యార్థినులు అత్యుత్తమ ప్రతిభ కనబరిచి ఓవరాల్ ఛాంపియన్స్‌గా నిలిచారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ డా. నారాయణమ్మ విద్యార్థులను గురువారం ప్రత్యేకంగా అభినందించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ కళాశాల విద్యార్థినులు అథ్లెటిక్స్‌లో ప్రతిభచూపి ఓవరాల్ చాంపియన్గా నలిచి రూ.30వేల నగదు పురస్కారాని, ప్రశంసాపత్రాలను అందుకోవడం గర్వకారణమన్నారు. ఇందులో సుమారు 6 విభాగాలల్లో ప్రతిభ చూపి కళాశాల పేరు ప్రతిష్టలను ఇనుమడింప జేశారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో కళాశాల ఫిజికల్ ఎడ్యుకేషన్ విభాగాధిపతి డా బి భారతి, సైకాలజీ విభాగాధిపతి డా జి భద్రమణి, పద్మశ్రీ, విద్యార్థినులు పాల్గొన్నారు.

## నారాయణ పాఠశాలలో ఘనంగా స్టూడెంట్ లెడ్ కన్వరెన్స్



**కుప్పం, మేజర్‌న్యూస్:** కుప్పం పట్టణంలోని పై బాటలో ఉన్న నారాయణ పాఠశాలలో ఎస్ఎల్ సి(స్టూడెంట్ లెడ్ కన్వరెన్స్) కార్యక్రమాన్ని గురువారం విజయవంతంగా నిర్వహించడం జరిగిందని పాఠశాల ప్రిన్సిపాల్ విజయ్ కుమార్ తెలిపారు. ఈ కార్యక్రమంలో భాగంగా విద్యార్థులు తమ సృజనాత్మకతతో కూడిన వివిధ కృత్యాలను ప్రదర్శించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా నారాయణ పాఠశాల డిజీఎం కొండలరావు, ఏజీఎం అవధానం రవీంద్ర పని కుమార్, ఆర్ ఐ ప్రసాద్, కో-ఆర్డినేటర్ రేవతి, ఆర్ డి అరబి, ఈ కిడ్స్ వైస్ ప్రిన్సిపాల్ కార్తిక తదితరులు పాల్గొన్నారు. ఈ ఎస్ ఎల్ సి కార్యక్రమంలో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బహుమతులను ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో కాలేజీ ఏజీఎం బాలకృష్ణ, ఏవో నరేష్, విద్యార్థులు, విద్యార్థులు తల్లితండ్రులు, బోధన బోధ నేతల సిబ్బంది పాల్గొన్నారు.

## గేరిగ గుండుపై కార్తీకదీపం

**రామచంద్రపురం, మేజర్‌న్యూస్:** మండలంలోని నెత్త కుప్పం సమీపంలోని అటవీ ప్రాంతంలో



వెలిసిన గిరిగ గుండు పై బుధవారం రాత్రి అత్యంత భక్తిశ్రద్ధలతో కార్తీక దీపోత్సవాన్ని నిర్వహించారు నెత్త కుప్పం గ్రామానికి చెందిన యువత అత్యంత వయ ప్రయాసలతో అడవి మార్గంలో సుమారు 6 కిలోమీటర్లు నడిచి వెళ్లి గిరిగ గుండు పై చేరుకున్నారు సాయంత్రం గుండు పై శివునికి ప్రత్యేక పూజలు నిర్వహించారు అనంతరం దీపాన్ని వెలిగించి మొక్కులు తీర్చుకున్నారు గుండు పై చేరుకున్న యువతకు టిడిపి జిల్లా కార్యదర్శి జేడీ జగన్ తీర్థ ప్రసాదాలు అందజేశారు.

## ఐదు లీటర్లు నాటు సారా స్వాధీనం వ్యక్తి అరెస్టు

**కార్వేటినగరం మేజర్‌న్యూస్:** మండలంలోని కోటార్వేడు పంచాయతీ వత్తులూరు దళితవాడ చెందిన నరసింహులు అతని ఇంటి వద్ద సారాయి ఐదు లీటర్లు విక్రయిస్తుండగా దాడులు నిర్వహించి సారా స్వాధీనం చేసుకుని నిందితున్ని అరెస్ట్ చేసి రిమాండ్ కు తరలించినట్లు ట్రైనింగ్ ఎస్సై రమేష్ నాయక్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాలలో



ఎవరైనా నాటు సారా తయారుచేసిన విక్రయించిన సమాచారాన్ని వెంటనే పోలీసులకు అందించాలని. ఈ దాడుల్లో ఏఎస్ఐ గోవింద స్వామి సిబ్బంది పాల్గొన్నారు.

## అంధుల శరణాలయంలో పండ్లు పంపిణీ

**తిరుపతి, మేజర్ న్యూస్ :** తిరుమల తిరుపతి దేవస్థానం చైర్మన్ గా బీ ఆర్ నాయుడు ఏడాది పాలన పూర్తయిన సందర్భంగా నగరపాలక సంస్థ డిప్యూటీ మేయర్ ఆర్ సి మునికృష్ణ ఆధ్వర్యంలో గురువారం శివ జ్యోతి నగర్ లోని అంధుల శరణాలయంలో పండ్లు పంపిణీ చేశారు. మొదట కేక్ కట్ చేసి అక్కడున్నవారికి ఆర్సి మునికృష్ణ పంచిపెట్టారు. అనంతరం డిప్యూటీ మేయర్ ఆర్సి మునికృష్ణ, తిరుపతి పార్లమెంట్ అధికార ప్రతినిధి ఊట్ల సురేంద్ర నాయుడు మాట్లాడుతూ బిఆర్ నాయుడు టీటీడీ చైర్మన్‌గా బాధ్యతలు చేపట్టాక అనేక సంస్కరణలకు శ్రీకారం చుట్టారన్నారు. సాధారణ భక్తులకు త్వరితగతిన శ్రీవారి దర్శనం అయ్యేలా, శ్రీవారి ప్రసాదాలలో నాణ్యత పెంపొందించడం, దేశవ్యాప్తంగా శ్రీవారి ఆలయాలు నిర్మించడంతోపాటు రాష్ట్రంలో ఉన్న ఎస్సీ కాలనీలలో దాదాపు 500 దేవాలయాలు నిర్మించడానికి శ్రీకారం చుట్టారన్నారు. వైసిపి ప్రభుత్వం నిర్మించ తలపెట్టిన ముంతాజ్ హోటల్స్ స్థలాన్ని వెనక్కి తీసుకుని వెంకటేశ్వర స్వామి పవిత్రత దెబ్బతీయకుండా వారు తీసుకున్న నిర్ణయం అద్భుతమైనదని అమోఘమైనదని కొనియాడారు. గత పాలకమండలి చైర్మన్గా ఉన్న కొంతమంది వ్యక్తులు ప్రతిరోజు తిరుమలని అడ్డం పెట్టుకొని రాజకీయాలు చేస్తూ నిరాధారమైన ఆరోపణలు చేయడమే పనిగా పెట్టుకున్నారన్నారు. ఈ ఏడాది కాలంలో ఎన్నో సంస్కరణలు చేపట్టిన బిఆర్ నాయుడు ను చూసి ఓర్వలేక తిరుపతిలో ఉన్న రాజకీయ నిరుద్యోగులు ఇష్టం వచ్చినట్లు మాట్లాడుతున్నారని అలాంటి వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్పిఎం శ్రీధర్ ధనుంజయ జగ్గ శ్రీరాములు సుధాకర్ గంజి సుధాకర్ రెడ్డి లక్ష్మీవాణి జయంతి నాగ ప్రతాప్ ఉదయ్ మైనం సురేష్ పాల్గొన్నారు.



# గంజాయి రహిత రాష్ట్రంగా ఆంధ్రప్రదేశ్

**-కొండారెడ్డిని ఎందుకు అరెస్ట్ చేయలేదో జగన్ రెడ్డి చెప్పాలి**
**-శాప్ చైర్మన్ రవి నాయుడు**

**తిరుపతి సిటీ, మేజర్‌న్యూస్:** రాష్ట్రంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు యువత భవిష్యత్తును దృష్టిలో పెట్టుకుని గంజాయి,డ్రగ్స్ రహిత రాష్ట్రంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళుతున్నారని స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ (శాప్) చైర్మన్ రవి నాయుడు తెలిపారు.గురువారం స్థానిక ప్రెస్ క్లబ్ నందు జరిగిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించేందుకు విదేశాల నుంచి లక్షల కోట్ల పెట్టుబడులు తీసుకొచ్చి పరిశ్రమల స్థాపనకు కృషి




చేస్తున్న ఘనత ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుదన్నారు. గత వైసిపి పాలనలో ముఖ్యమంత్రిగా ఉన్నటువంటి జగన్మోహన్ రెడ్డి రాష్ట్రంలో గంజాయిని పెంచి పోషించి,తద్వారా యువతను వారి భవిష్యత్తును నాశనం చేసిన ఘనత జగన్ మోహన్ రెడ్డికి చెందుతుందని ఎద్దేవా చేశారు.విశాఖపట్నంలో విద్యార్థి సంఘ నాయకుడు కొండారెడ్డి గంజాయి,డ్రగ్స్ విద్యార్థులకు విక్రయిస్తూ పట్టుబడినా,ఇంతవరకు చేయకపోవడం ఏమిటి అని ఆయన ప్రశ్నించారు. చంద్రబాబు నాయుడు, వైయస్.రాజశేఖర్ రెడ్డి,వెంకయ్య నాయుడు లాంటి గొప్ప నాయకులు విద్యార్థి దశ నుండే రాజకీయాలలో ప్రవేశించి ప్రజలకు సేవలు అందించడంలో కృషి చేశారని,అయితే జగన్మోహన్ రెడ్డి విద్యార్థుల భవిష్యత్తును నాశనం చేసేందుకు డ్రగ్స్, గంజాయిని ప్రోత్సహించారని ఆయన తీవ్రస్థాయిలో మండిపడ్డారు. జగన్మోహన్ రెడ్డి తీవ్రవాదులు, ఉగ్రవాదులు లాగా తన అనుచరులను ప్రోత్సహిస్తూ ఉన్నాడని ధ్వజమెత్తారు. వైఎస్ఆర్సిపి పార్టీ ఒక గంజాయి పార్టీ అని చీత్కరించారు.కొండారెడ్డిని అప్పుడెందుకు మీరు అరెస్టు చేయలేదో జగన్మోహన్ రెడ్డి జవాబు చెప్పి తీరాలన్నారు.

# రెవెన్యూ సమస్యలు వేగంగా పరిష్కరించండి

**- ఎమ్మెల్యే గురజాల జగన్ మోహన్**

**చిత్తూరు ప్రతినిధి, మేజర్ న్యూస్:** చిత్తూరు నియోజకవర్గంలో రెవెన్యూ సమస్యలను వేగంగా పరిష్కరించాలని ఎమ్మెల్యే గురజాల జగన్ మోహన్ రెవెన్యూ అధికారులను ఆదేశించారు. గురువారం ఎమ్మెల్యే కార్యాలయంలో చిత్తూరు రూరల్, అర్బన్ తహశీల్దార్లు, రెవెన్యూ అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రధానంగా పీజీఆర్ఎస్‌లో వచ్చే సమస్యలు వేగంగా, నాణ్యతగా పరిష్కరించాలన్నారు. భూమి సమస్యలపై రైతులు, ప్రజల నుంచి ఎక్కువగా అర్జీలు వస్తున్నాయని, అర్జీలపై క్షేత్రస్థాయిలో సర్వే నిర్వహించి పరిష్కరించాలన్నారు. సర్వేయర్ల, వీఆర్వోలు ప్రజలకు అందుబాటులో ఉండాలన్నారు. కార్యక్రమంలో తహశీల్దార్లు కులశేఖర్,



జయప్రకాష్, డీటీ ఇబ్రహీం, ఆర్ఐలు, సర్వేయర్లు, వీఆర్వోలు పాల్గొన్నారు.

## ప్రథమ సేవకుడిగా ఉండి మాపై బెదిరింపులకు పాల్పడుతున్నాడు : టీటీడీ మాజీ చైర్మన్



**తిరుపతి రెవెన్యూ, మేజర్‌న్యూస్:** తిరుపతి లోనీ పద్మా వతి పురంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యాల యంలో గురువారం విలేకరుల సమావేశంలో నిర్వ హించారు. టీటీడీ మాజీ చైర్మన్ కరుణాకర్ రెడ్డి మాట్లాడుతూ బి.ఆర్.నాయుడు ఏడాది పాలన అసమ ర్థుని జీవన యాత్ర లాగా అమోఘంగా ఉంది, చేతలకు చెల్లుచీటి, కోతలకు ధనుష్కోటి, కన్యాశుల్కం గిరీశంకు తలదన్నే విధంగా కోతలు కోస్తున్నారు. ప్రమాణ స్వీకారంకు ముందే పూర్తిగా ప్రక్షాళన చేస్తామని చెప్పారు. టిటిడి పై కనీస పరిజ్ఞానం లేదు, ఏ అధికారి మిమ్మల్ని పట్టించుకోవడం లేదు. ఈ అసహనాన్ని వైఎస్సార్ కాంగ్రెస్ పై దాడి చేస్తూనే ఉన్నారు, ఉసి గోల్పుతున్నారు. వైకుంఠ ఏకాదశి టికెట్ల జారీ కేంద్రం వద్ద తొక్కిసలాట ఘటనలో 6 మంది భక్తులు చనిపోయారు, 54మంది గాయాలపాలయ్యారు. శ్రీవాణి ట్రస్ట్‌ను రద్దు చేసేస్తాం అని చెప్పారు, ఆ తర్వాత మీకు జ్ఞానోదయం మా పాలనలో 918 కోట్లు వచ్చాయని చెప్పుకున్నారు, అందులో 500 కోట్లు శ్రీవాణి నిధులే అధికారులను బెదిరిస్తున్నారు. భగవంతుడు ఇచ్చే కానుకలు మీ గొప్పతనంగా చెప్పుకోవడం మీ అసమర్థత మీ పాలనలో భక్తులకు ఒరి గింది ఏమి లేదు. అన్నదానం లో వడ చేర్చి డీజే సౌండ్ కు మించి ప్రచారం చేశారు. "వడ " కూడా భక్తులకు సక్రమంగా అమ్మడం లేదు. టిటిడి చైర్మన్ కార్యాల యాన్ని భూతులు కార్యాలయంగా మార్చారు. టిటిడిలో ఏసిబి అధికా రులు విచారణకు ఆదేశించడం అంటే టిటిడి విజిలెన్స్ అధికారులు పై నమ్మకం లేకపోవడం, ఐపీఎస్ స్థాయి, గెజిటెడ్ స్థాయి అధికారులు ను అవమానించడమేనని తెలియజేయడం జరిగింది.



## కోటలో పరిశుద్ధ్యం పరిశీలన

కోట మేజర్‌న్యూస్: విలేజ్ క్లీనింగ్ చేయుటకు కోట బిట్ 2 లో పరిశీలిస్తున్న కోట మండల తహసిల్దార్ జయ జయ రావు, తిరుపతి పార్లమెంట్ మైనార్టీ సెల్ అధ్యక్షులు షేక్ జలీల్ అహ్మద్,ఎంపీటీసీలు శంషుద్దీన్, దారా సురేష్ ఈ సందర్భంగా తిరుపతి పార్లమెంట్ మైనార్టీ సెల్ అధ్యక్షులు షేక్ జలీల్ అహ్మద్ మాట్లాడుతూ గూడూరు శాసనసభ్యులు డా!! పాశం సునీల్ కుమార్ ఆదేశాల మేరకు. విలేజ్ క్లీనింగ్ కార్యక్రమాన్ని ప్రారంభించేదుకు కోట మండల తాసిల్దార్ మరియు ఎంపీటీసీలు కలిసి బిట్ 2 ప్రాంతంలో స్థలాలను పరిశీలించామని తెలిపారు.

## కుప్పంలో ఘనంగా ఎస్సీ, ఎస్టీ విజిలెన్స్ సమావేశం

**- సమాజ అభ్యున్నతికి అన్ని వర్గాల సహకారంతో సంకల్పబద్ధంగా పనిచేయాలి**

**- ఎస్సీ, ఎస్టీ విజిలెన్స్ కొత్త కమిటీలు.. ఎన్నికైన సభ్యులకు శుభాకాంక్షలు తెలిపిన అధికారులు**

**కుప్పం, మేజర్‌న్యూస్:** కుప్పం నియోజకవర్గంలో గురువారం ఎస్సీ, ఎస్టీ మానిటరింగ్ విజిలెన్స్ సమావేశం ఘనంగా జరిగింది.కుప్పం డివిజనల్ అధికారి ఆర్డీవో శ్రీనివాసులు అధ్యక్షత వహించి కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించారు.ఈ సమావేశంలో డీఎస్పీ పర్థసారథి పార్థసారథి, నాలుగు మండలాల ఎమ్మార్వోలు, ఎంపీడీవోలు సంబంధిత శాఖాధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆర్డీవో శ్రీనివాసులు మాట్లాడుతూ, ఎస్సీ, ఎస్టీ విజిలెన్స్ కమిటీల్లో కొత్తగా ఎన్నికైన సభ్యులకు శుభాకాంక్షలు తెలిపారు. సమాజ అభ్యున్నతికి అన్ని వర్గాల సహకారంతో సంకల్పబద్ధంగా పనిచేయాలని, సమస్యలను వేగంగా పరిష్కరించి వర్గాల అభివృద్ధికి ప్రాధాన్యం ఇవ్వాలని ఆయన సూచించారు. అధికార యంత్రాంగం, సంఘ




నాయకులు సమన్వయంతో పనిచేయాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో ఎమ్మార్పీఎస్ తరఫున కుప్పం ఇన్‌చార్జ్ రాజకుమార్, జిల్లా అధ్యక్షుడు ప్రకాష్, బాస్ తరఫున కుమార్, బాలు, ఎస్టీ వర్గాల తరఫున బహుజన రాష్ట్ర అధ్యక్షుడు రవి నాయక్, దళిత నాయకుడు దేవరాజ్, అలాగే రాజకీయ పార్టీల తరఫున తెలుగుదేశం పార్టీ నాయకుడు ఎస్సీ నరసింహులు, జనసేన పార్టీ ప్రతినిధి వేణు తదితరులు పాల్గొని కొత్తగా ఎన్నికైన సభ్యులకు శుభాకాంక్షలు తెలిపారు. స్థానిక అధికారులు ఈ కార్యక్రమాన్ని సమర్థవంతంగా నిర్వహించగా, సమావేశం విజయవంతంగా ముగిసిందని వారు తెలిపారు.

# ఎర్రచందనం స్మగ్లర్లు ఇద్దరికి ఐదేళ్ల జైలు శిక్ష, రూ.6 లక్షల జరిమానా

**- తీర్పు వెల్లడించిన ఆర్ఎస్ఎస్ ఏడీజే కోర్టు న్యాయమూర్తి**



**తిరుపతి బ్యూరో, మేజర్‌న్యూస్:** ఎర్రచందనం అక్రమ రవాణా చేస్తూ పట్టుబడిన ఇద్దరు స్మగ్లర్లు ఒక్కొక్కరికి ఐదేళ్ల జైలు శిక్షతో పాటు రూ. 6 లక్షలు జరిమానా విధిస్తూ ఆర్ఎస్ఎస్ ఏడీజే కోర్టు న్యాయమూర్తి నరసింహమూర్తి గురువారం తీర్పు నిచ్చారు. ఆర్ఎస్ఏఎస్టీఎఫ్ హెడ్ ఎల్. సుబ్బారాయుడు రూపొందించిన ప్రత్యేక కార్యాచరణ మేరకు టాస్క్ ఫోర్సు ఎస్పీ పీ. శ్రీనివాస్ పర్యవేక్షణలో గతంలో నమోదయ్యి, కోర్టులో విచారణ దశలో ఉన్న కేసుల గురించి ప్రత్యేక శ్రద్ధ తీసుకున్నారు. స్పెషల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ అలుగూరి అమర నారాయణ ద్వారా పగడ్బందీగా సాక్ష్యాధారాలను నిరూపించి ముద్దాయిలకు శిక్షలు పడే విధంగా ప్రణాళికలు రూపొందించారు. ఇందులో భాగంగా క్రైమ్ నెంబరు 05/2017 కేసులో ఈ ముద్దాయిలు నాగపట్ల ఈస్ట్ బీట్, చామల రేంజ్ లోని నిషేధిత రిజర్వు ఫారెస్ట్ పరిధిలో ఎర్రచందనం చెట్ల కోసం శేషాచలం అడవుల్లోకి ప్రవేశించి పట్టుబడ్డారు. వీరిద్దరు తమిళనాడు తిరువన్నామలై జిల్లాకు చెందిన రవి, గోవిందన్ కాగా వీరి నేరం రుజువు కావడంతో న్యాయమూర్తి ఈ స్మగ్లర్లకు ఐదేళ్ల జైలు శిక్షతో పాటు రూ. 6లక్షల జరిమానా విధిస్తూ తీర్పునిచ్చారు. తదుపరి కోర్టు ఆదేశాలు మేరకు వీరిని నెల్లూరు సెంట్రల్ జైలులో అప్పగించడం జరిగింది. ఆంధ్రప్రదేశ్ లోని శేషాచలం రిజర్వు ఫారెస్టులోని అతి విలువైన సహజ సంపద ఎర్రచందనం చెట్లను నరికేందుకు అడవిల్లోకి అక్రమంగా ప్రవేశించడానికి ప్రయత్నించే నేరస్తులకు ఇది ఒక హెచ్చరిక అవుతుందని టాస్క్ ఫోర్సు ఎస్పీ పీ. శ్రీనివాస్ పేర్కొన్నారు. ముద్దాయిలకు శిక్షలు పడేలా సహకరిస్తున్న కోర్టు సిబ్బందిని ఆయన అభినందించారు.

## ప్రతి ఒక్కరూ రక్త పరీక్షలు చేయించుకోవాలి: జాకీర్



**కుప్పం, మేజర్‌న్యూస్:** సిఎం చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు కుప్పం మున్సిపాలిటీ పరిధిలోని 18వ వార్డులో ప్రజలకు ఉచిత రక్త పరీక్షల శిబిరాన్ని నిర్వహించారు. ప్రజలు తమ ఆరోగ్య పరిస్థితి తెలుసుకునేందుకు తప్పనిసరిగా రక్త పరీక్షలు చేయించుకోవాలని కౌన్సిలర్ జాకీర్ అహ్మద్ పేర్కొన్నారు. ఒకసారి రక్త పరీక్ష చేసుకుంటే 49 రిపోర్ట్స్ ఇవ్వడం జరుగుతుందని, దీన్ని ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని ఆయన సూచించారు.

## నేడు కార్వేటినగరం మండలానికి ప్రభుత్వం విప్ రాక

**కార్వేటినగరం మేజర్‌న్యూస్:** మండల సింగిల్ విండో అధ్యక్షులుగా నియమితులైన మాదిరాజు జనార్దన్ రాజు ప్రమాణ స్వీకారం శుక్రవారం ఉదయం 12 గంటలకు జరుగుతుందని ఈ



కార్యక్రమానికి గంగాధర్ నెల్లూరు శాసనసభ్యులు మరియు రాష్ట్ర ప్రభుత్వ విప్ డాక్టర్ విఎం థామస్ ఆధ్వర్యంలో నిర్వహించడం జరుగుతుందని ఈ కార్యక్రమానికి కూటమి నాయకులు అధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలన్నారు. అదేవిధంగా మండల పరిషత్ అభివృద్ధి కార్యాలయంలో ప్రజా దర్బార్ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని ఏదైనా సమస్య ఉంటే నేరుగా సమస్య వినతిపత్రం ద్వారా చేసుకోవచ్చన్నారు. ఈ కార్యక్రమానికి సంబంధించిన అధికారులు తప్పక హాజరు కావాలని ఎంపీడీవో చంద్రమౌళి ప్రకటన తెలిపారు.

## షణ్ముఖ సుబ్రమణ్య స్వామికి విశేషమైన అభిషేకాలు



**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** పట్టణంలోని తేరి వీధి షణ్ముఖ సుబ్రహ్మణ్యం స్వామి కృత్తిక విశేష పూజలు నిర్వహించారు. షణ్ముఖ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి వారికి ఈనాడు నెలవారి కృత్తిక విశేషమైన రోజుగా భావించి ప్రత్యేక పూజలు విశేషాలు అన్నదానాలు హారతులు నిర్వహించారు. ఆలయ వేద అర్చకులు ప్రసాద్ స్వామి మాట్లాడుతూ ఈ యొక్క కార్తీక మాసం వచ్చేటటువంటి కీర్తిక ఎంతో విశేషమైన రోజుగా కృత్తిక మాసం అంటే శ్రీ శివయ్యకు కుమారుడు అయిన సుబ్రమణ్యం స్వామికి గురువారం దేవాలయం ఎదుట కార్తీక దీపాలు వెలిగిస్తారు. గురువారం స్వామికి వెండి కవచంతో దివ్య పత్రములతో అలంకరించి పూల మాలలతో అలంకరించారు. స్వామికి తీర్థ ప్రసాదాలు, భక్తులు తెచ్చినటువంటి తీర్థ ప్రసాదాలు స్వామికి నైవేద్య రూపంలో సమర్పించారు యొక్క కార్యక్రమంలో తేరు వీధి భక్తులు మహిళలు ఆలయ అర్చకులు తదితరులు పాల్గొన్నారు.

## ముగిసిన ఏఐ కృత్రిమ మేధస్సుపై వర్క్ షాప్

**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** పద్మావతి మహిళా వర్సిటీ, మ్యాజిక్ బస్ ఇండియా ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఐదు రోజులు పాటు ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ పై కృత్రిమ మేధస్సుపై వర్క్ షాప్ గురువారం ముగిసింది. ఈ వర్క్ షాప్ ను ప్లేస్‌మెంట్ సెల్ అధికారి ప్రొఫెసర్ కిశోరి, విశ్వవిద్యాలయం ప్లేస్‌మెంట్ సెల్ బృందం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మ్యాజిక్ బస్ ఇండియా ఫౌండేషన్ ప్రోగ్రామ్ మేనేజర్ ఎం.అశోక్ కుమార్ ప్రణాళిక ప్రకారం సాగేందుకు పర్యవేక్షించారు. విద్యార్థులతో చర్చించి వారి నేర్చుకునే ఫలితాలను విశ్లేషించారు. ఈ కార్యక్రమాన్ని వీ.మహేశ్వర బాబు పాల్గొని విద్యార్థులకు ప్రధాన అంశాలను, ప్రాంప్ట్‌లను ఉపయోగించి నో-కోడ్ వెబ్‌సైట్లు, మొబైల్ అప్లికేషన్లు ఎలా సృష్టించాలి, ప్రాజెక్ట్ ఆధారిత అభ్యాస పద్ధతులను పరిచయం చేశారు.

## తిరుమలలో టాక్సీ డ్రైవర్లతో సేఫ్టీ అవగాహన సమావేశం



**తిరుమల, మేజర్‌న్యూస్:** తిరుమలలో స్థానిక టాక్సీ డ్రైవర్లతో సేఫ్టీ, సెక్యూరిటీ, ట్రాఫిక్ నిబంధనలు, యాక్సిడెంట్స్ నివారణపై గురువారం అవగాహన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా డ్రైవర్లకు ఘాట్ రోడ్లలో పాటించాల్సిన రూల్స్, భక్తుల భద్రతకు తీసుకోవాల్సిన జాగ్రత్తలు, ట్రాఫిక్ నియమాల ప్రాముఖ్యత గురించి మరియు ప్రత్యేకంగా ఘాట్ రోడ్లలో ఒకరికి ఒకరు పోటీపడి వాహనాలు నడపరాదని, ఓనర్స్ డ్రైవింగ్ లైసెన్స్ ఉన్న వారికి మాత్రమే వాహనాలు ఇవ్వాలని ప్రత్యేకంగా సూచించడం జరిగినది. భక్తుల సేవలో ఎల్లప్పుడూ మర్యాదగా, జాగ్రత్తగా వ్యవహరించాలని అధికారులు సూచించారు. ఈ కార్యక్రమంలో తిరుమల అదనపు ఎస్పి రామకృష్ణ, తిరుమల డిఎస్పి విజయ శేఖర్, తిరుమల ట్రాఫిక్ సిఐ హరిప్రసాద్, విజిలెన్స్ అధికారులు పాల్గొన్నారు.

## వైద్య కళాశాలలో ప్రైవేటీకరణ తగదు

**రామచంద్రపురం, మేజర్‌న్యూస్:** బావి భారత పౌరులైన విద్యార్థులు కు వైద్య విద్య అందుబాటులోకి తేవాలని దృఢ సంకల్పంతో మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి రాష్ట్రానికి 9 వైద్య కళాశాలలో మంజూరు చేయడం జరిగిందన్నారు గురువారం నడవలూరు గ్రామంలో కోటి సంతకాల కార్యక్రమాన్ని వైయస్సార్చంద్రగిరి నియోజకవర్గ ఇన్చార్జి చెవిరెడ్డి మోహిత్ రెడ్డి ఇంటింటికి వెళ్లి సేకరించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూతెలుగుదేశం ప్రభుత్వం ప్రవేట్ వ్యక్తులతో కుమ్మక్కై మెడికల్ కాలేజీలను ప్రైవేటీకరణ చేయడానికి ముందుకొచ్చిందన్నారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్సిపి మండల అధ్యక్షుడు ధ్రుల చంద్రశేఖర్ రెడ్డి ఎంపీపీ ఏవి, బ్రహ్మానంద రెడ్డి నడవులూరు సర్పంచ్ గణపతి రెడ్డి, రాయల చెరువు సర్పంచ్ మురుగయ్య, కొత్త వేప కుప్పం సర్పంచ్ హిమాల రెడ్డి, శంకర్ రెడ్డి,నాయకులు గిరిధర్ రెడ్డి, గోపి చౌదరి, మండల ఎస్సీ నాయకులు వెంకటేష్, లావణ్య, జ్యోతమ్మ, చంద్రబాబు, పాటూరు మధు, నిరంజన్ రెడ్డి, సతీష్ రెడ్డి, ఇరగం రెడ్డి, చిరంజీవి నాయుడు, కేశవులు రెడ్డి, దొరస్వామి రెడ్డి, రాజారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.



## మార్కెట్ అభివృద్ధికి కృషి చేయాలి : ఎమ్మెల్యే అమర్నాథ్

**పలమనేరు, మేజర్‌న్యూస్:** పలమనేరు వ్యవసాయ మార్కెట్ కమిటీ అభివృద్ధికి ఎమ్మెల్యే అమర్నాథ్ రెడ్డి కోరారు. పట్టణంలోని ఆయన కార్యాలయంలో గురువారం మార్కెటింగ్ శాఖ అధికారులు మరియు మార్కెట్ కమిటీ చైర్మన్ రాజన్నతో కలిసి సమావేశమయ్యారు. ఈ



సందర్భంగా మార్కెటింగ్ శాఖ డిఈఈగా కొత్తగా విధుల్లో చేరిన జివిస్ వినోద్ కుమార్ ఎమ్మెల్యేను మర్యాదపూర్వకంగా సన్మానించారు. అనంతరం ఎమ్మెల్యే వారితో మాట్లాడుతూ... అధికారులు పాలకవర్గంతో కలిసి సమన్వయంతో పనిచేసి పలమనేర్ మార్కెట్ ను అన్ని విధాల అభివృద్ధి చేయాలన్నారు. త్వరలోనే పట్టణ సమీపంలోని కేటిల్ ఫామ్ వద్ద 33 ఎకరాలలో ఇంటిగ్రేటెడ్ మార్కెట్ ఏర్పాటయ్యేలా చూడాలన్నారు. ఇక మార్కెట్లో అభివృద్ధి పనులకు సంబంధించి ఏదైనా సమస్యలు ఉన్న నిధులు అవసరమున్న ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి తాను పరిష్కరిస్తానన్నారు. కాబట్టి మార్కెట్ కమిటీ అభివృద్ధిలో అధికారులు మరియు పాలకవర్గం ఏమాత్రం రాజీ పడకుండా వీలైనంత త్వరగా మంచి సౌకర్యాలతో కూడిన మార్కెట్ను రైతులకు అందుబాటులోకి తెద్దామని సూచించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ సెక్రటరీ సంజీవ్, సైట్ ఇంజనీర్ గౌస్, సిబ్బంది ఉన్నారు.

## చేతులు శుభ్రంతో జీవితం సురక్షితం



**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్ న్యూస్:** మన ఇంటి పరిసర ప్రాంతాలతో సురక్షితమైన జీవితం కోసం ప్రతి ఒక్కరూ క్రమం తప్పకుండా చేతులు శుభ్రం చేసుకొని ఆరోగ్యంగా కాపాడుకోవాలని ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్లు డా.సుజాత డా.నీరజ తెలియజేశారు. మహిళా వర్సిటీ ఎన్.ఎస్.ఎస్ యూనిట్లు 3, 13 సంయుక్త ఆధ్వర్యంలో తుమ్మలగుంట జిల్లా పరిషత్ హైస్కూల్ విద్యార్థులకు గురువారం హ్యాండ్‌వాష్ పై అవగాహన వర్క్‌షాప్‌ను నిర్వహించారు. విద్యార్థుల్లో వ్యక్తిగత శుభ్రతపై అవగాహన కల్పించి ముఖ్యంగా చేతులు సరిగ్గా కడుక్కోవడం ద్వారా వ్యాధుల నివారణ సాధ్యమని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయురాలు భారతి, ఉపాధ్యాయులు నిర్మల, గోపీనాథ్, విద్యార్థులు పాల్గొన్నారు.

## సీఎం సహాయనిధి చెక్కులు పంపిణీ



**ఏర్పేడు, మేజర్‌న్యూస్:** శ్రీకాళహస్తి మండలం, ఏర్పేడు మండలం 13 మంది లబ్ధిదారులకు ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను వారి ఇంటివద్దకె వెళ్లి బొజ్జల బృందమ్మ పంపిణీ చేశారు. పంగూరు మునిక్రిష్ణయ్య 64,348. చిందేపల్లి ఈశ్వరయ్య 84,928. సీతారాంపేట కే నరసింహులు 35,527. ఇసుకతాగేలి -హేమాద్రి 18,000. పాతవీరాపురం మోహనకృష్ణ 1,53,008. గుడిమల్లం జయరాం మొదలెయర్ 43,565. గోవిందవరం డీ శరత్ కుమార్ 2,13,916. మునగలపాలెం బీ రాజేశ్వరి 5,98,109. చెల్లూరు కిరణ్మయి 20,000. ముసలిపేడు వై రామచంద్ర 51,084. శ్రీకాళహస్తి మండలం వెంకటరత్నం 47,547. నవీన్ రాజు 53,500. అరుణ 20,000. బాధితులకు సీఎం సహాయ నిధి చెక్కులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ మండల పార్టీ అధ్యక్షులు ఈ నాగరాజు నాయుడు, తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## రెక్టర్ అప్పారావుకు సన్మానం



**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** ఎస్వీయూ రెక్టర్‌గా బాధ్యతలు స్వీకరించిన ఆచార్య సిహెచ్ అప్పారావును ఏపీ బీసీ విద్యార్థి విభాగం ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. ఈ మేరకు గురువారం ఆయనను ఏపీ బీసీ విద్యార్థి విభాగం రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ పర్చూరు నారాయణ గౌడ్ మర్యాదపూర్వకంగా కలిసి సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. నారాయణ గౌడ్ మాట్లాడుతూ గొప్ప విద్యావేత్తగా గతంలో డిఓఎ డైరెక్టర్, సిడిసి డీన్, 15 నెలలు ఇన్చార్జ్ వైస్ ఛాన్సలర్ గా విధులు నిర్వహిస్తూ తనదైన శైలిలో అవినీతి మచ్చ లేకుండా పాలనందించారని తెలిపారు. అకాడమిక్ పరంగా యూనివర్సిటీని ముందుకు తీసుకెళ్లి ఎటువంటి ఫెలోషిప్ లు లేని పరిశోధక విద్యార్థులకు నెలకు 5000 రూపాయలు కేటాయించిన వ్యక్తి ప్రొఫెసర్ అప్పారావు అన్నారు. రెక్టర్ ను సన్మానించిన వారిలో వినయ్, బాలమురళి గౌడ్, గంగాధర్, లోకేష్,శివ, గిరి, కాలేషా, మునిస్వామి ఉన్నారు.

## బండి నరసింహారెడ్డి మృతి బాధాకరం

**: ఎమ్మెల్యే పులివర్తి నాని**



**చంద్రగిరి, మేజర్‌న్యూస్:** మండలంలోని గంగుడు పల్లి గ్రామానికి చెందిన టిడిపి నాయకుడు వాసు తండ్రి బండి నరసింహారెడ్డి మృతి మృతి చెందడం చాలా బాధాకరమైన చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తి నాని అన్నారు. సీనియర్ నాయకులు నరసింహారెడ్డి గుండెపోటుతో బుధవారం మృతి చెందాడు.నరసింహారెడ్డి పార్థివదేహానికి స్థానిక నాయకులతో కలిసి స్థానిక ఎమ్మెల్యే పులివర్తి నాని పూలమాల వేసి నివాళులర్పించారు. వారి కుటుంబ సభ్యులను ఓదార్చి ధైర్యం చెప్పారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బండి నరసింహారెడ్డి మృతి చెందడం చాలా బాధాకరమని పేర్కొన్నారు. ఆయన గ్రామ అభివృద్ధి కోసం అనేక కార్యక్రమాలు చేపట్టారని తెలిపారు. ఈ కార్యక్రమంలో పలువురు కూటమి నాయకులు పాల్గొన్నారు.

# భారత రాష్ట్రపతి తిరుమల పర్యటన ఏర్పాట్లపై టీటీడీ అదనపు ఈఓ సమీక్ష

**తిరుమల, మేజర్‌న్యూస్:** భారతదేశ రాష్ట్రపతి ద్రౌపది ముర్ము నవంబరు 21వ తేదీన తిరుమలలోని శ్రీవెంకటేశ్వర స్వామివారిని దర్శించుకోనున్నారు. తమ రెండు రోజుల పర్యటనలో భాగంగా రాష్ట్రపతి ముందుగా నవంబరు 20న తిరుచానూరులో శ్రీ పద్మావతి అమ్మవారిని దర్శించుకుని అనంతరం తిరుమలకు చేరుకుంటారు. ఆలయ సంప్రదాయం ప్రకారం నవంబరు 21న రాష్ట్రపతి ముందుగా వరాహస్వామి ఆలయాన్ని, తరువాత శ్రీవెంకటేశ్వర స్వామివారి ఆలయాన్ని దర్శించుకోనున్నారు. ఈ నేపథ్యంలో రాష్ట్రపతి పర్యటన నిమిత్తం కావాల్సిన అన్ని ఏర్పాట్లపై గురువారం తిరుమలలోని శ్రీ పద్మావతి విశ్రాంతి భవనం సమావేశ మందిరంలో టిటిడి అదనపు ఈఓ సి.హెచ్.వెంకయ్య చౌదరి సమీక్ష సమావేశం



నిర్వహించారు. ఆయనతో పాటు సీవీఎస్వో మురళీకృష్ణ, ఇతర విభాగాధిపతులు పాల్గొన్నారు. రాష్ట్రపతి రెండు రోజుల పర్యటనను దృష్టిలో ఉంచుకుని ఎటువంటి లోపం లేకుండా, పూర్తిస్థాయిలో, సమగ్ర ఏర్పాట్లు చేయాలని సంబంధిత అధికారులకు అదనపు ఈఓ సూచించారు. ఈ సమావేశంలో ఎస్వీబీసీ సీఈఓ ఫణి కుమార్‌నాయుడు, సిఈ సత్యనారాయణ, అదనపు ఎస్పీ రామకృష్ణ తదితర అధికారులు పాల్గొన్నారు.

# శ్రీపద్మావతి అమ్మవారికి విజయవంతంగా శ్రీవారి సారె ట్రయల్ రన్

**తిరుపతి బ్యూరో, మేజర్‌న్యూస్:** తిరుచానూరు శ్రీ పద్మావతి అమ్మవారి కార్తీక బ్రహ్మోత్సవాలలో చివరి రోజైన నవంబరు 25న పంచమీ తీర్థం సందర్భంగా తిరుమల నుండి వచ్చే శ్రీవారి సారె ఊరేగింపు ట్రయల్ రన్ గురువారం విజయవంతంగా నిర్వహించారు. తిరుపతిలోని చెన్నారెడ్డి కాలనీలో గల శ్రీ వినాయక స్వామివారి ఆలయం నుండి శ్రీవారి సారె ఊరేగింపు ట్రయల్ రన్ మొదలైంది. అక్కడి నుండి ఏనుగుపై సారెను ఊరేగింపుగా తీసుకొచ్చారు. ముందుగా శ్రీ కోదండరామాలయం, చిన్నబజారు వీధి, పాత హుజూర్ ఆఫీస్, శ్రీ గోవిందరాజస్వామివారి ఆలయం, శ్రీ ఆంజనేయస్వామివారి ఆలయం, బండ్ల వీధి, ఆర్‌టిసి బస్టాండు, పద్మావతి పురం, మార్కెట్ యార్డు, శిల్పారామం మీదుగా తిరుచానూరులోని పసుపు మండపం వద్దకు చేరుకున్నారు. అక్కడి నుండి శ్రీ పద్మావతి అమ్మవారి ఆలయం వద్దకు చేరుకుని మాడ వీధుల గుండా పుష్కరిణి వద్దగల మండపానికి సారెను వేంచేపు చేశారు. టిటిడి డెప్యూటీ ఈఓలు హరీంద్రనాథ్, విఆర్ శాంతి, ఎస్ఇ మనోహర్, విజివో గిరిధర్, ఆలయ అర్చకులు, ఇతర శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.



# టీటీడీ చైర్మన్ మరెన్నో ఆధ్యాత్మిక సేవా కార్యక్రమాలు చేపట్టాలి

**బిఆర్ నాయుడు చైర్మన్‌గా ఏడాది పాలన పూర్తయిన సందర్భంగా తిరుపతిలో సంబరాలు**

**తిరుపతి, మేజర్‌న్యూస్:** తిరుమల తిరుపతి దేవస్థానం చైర్మన్ బి.ఆర్ నాయుడు దేశవ్యాప్తంగా మరెన్నో ఆధ్యాత్మిక, సామాజిక సేవా కార్యక్రమాలు చేపట్టాలని పలువురు తెలుగుదేశంపార్టీ నాయకులు ఆకాంక్షించారు. తిరుమల తిరుపతి దేవస్థానం చైర్మన్‌గా బిఆర్ నాయుడు ఏడాదిపాలన పూర్తి చేసుకున్నందుకు గురువారం ఎన్టీఆర్ సర్కిల్‌లో తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు సంబరాలు జరుపుకున్నారు. ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాల వేసి భారీ కేకును కట్ చేసి పంచిపెట్టారు. శాప్‌చైర్మన్ రవినాయుడు మాట్లాడుతూ బిఆర్.నాయుడు టిటిడి చైర్మన్‌గా బాధ్యతలు చేపట్టి ఏడాది పాలనలో టీటీడీలో ఎన్నో సమూల మార్పులు చేశారన్నారు. దేశనలుమూలల నుండి వచ్చే భక్తులకు వెంకటేశ్వరస్వామి మరింత చేరువయ్యేందుకు ఎన్నో సంస్కరణలు తీసుకొచ్చారన్నారు. తిరుమల శ్రీవారి అన్నదాన పథకంలో భక్తులకు ఈయన నేతృత్వంలోనే వడ పంపిణీ కార్యక్రమానికి శ్రీకారం చుట్టారన్నారు. దేశవ్యాప్తంగా పలుచోట్ల శ్రీవారి కల్యాణ మండపాలు నిర్మించడం, టీటీడీలో పనిచేస్తున్న ఉద్యోగులలో మరింత భక్తి భావం పెంపొందించి విధులు నిర్వహించేలా సంస్కరణలు చేశారన్నారు. అలాంటి మహోన్నత వ్యక్తి శ్రీవారి ఆశీస్సులతో భవిష్యత్తులో తిరుమల శ్రీవారు భక్తులకు మరింత చేరువయ్యేందుకు సంస్కరణలు చేసేందుకు వెంకటేశ్వరస్వామి మరింత శక్తినివ్వాలని నాయకులు కోరారు. ఈ కార్యక్రమంలో తాతయ్యగుంట గంగమ్మగుడి చైర్మన్ నైనార్ మహేష్‌యాదవ్, టీడీపీ రాష్ట్ర, జిల్లా నేతలు జేబీ



శ్రీనివాస్, ఊకా విజయ్ కుమార్, రాష్ట్ర మీడియా కోఆర్డినేటర్ శ్రీధర్ వర్మ, టీడీపీ రాష్ట్ర కార్యదర్శి దంపురి భాస్కర్ యాదవ్, టౌన్‌బ్యాంకు మాజీ డైరెక్టర్ మునిరామయ్య, నాయకులు రమేష్‌యాదవ్, నరేష్‌రెడ్డి, రూపేష్, రామ్మూర్తిరాయల్, సుబ్బుయాదవ్, స్రవంతి, జాహ్నవి, మల్లికా, లక్ష్మి, డివిజన్ అధ్యక్షులు, కార్యదర్శులు పాల్గొన్నారు.

# శ్రీచైతన్యలో రక్తదాన శిబిరం

**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** శ్రీచైతన్య విద్యా సంస్థల చైర్ పర్సన్ డాక్టర్ ఝాన్సీ లక్ష్మీబాయి 76వ జన్మదిన సందర్భంగా గురువారం శ్రీచైతన్య విద్యాసంస్థలలో రక్తదాన శిబిరం ఏర్పాటు చేశారు. కళాశాల, స్కూల్ ఏజీఎంలు ఝాన్సీ లక్ష్మీబాయి సామాజిక, ఆధ్యాత్మిక సేవల గురించి ప్రస్తుతించారు. రక్త దానం ఆవశ్యకతను తెలియజేశారు. అనేకమంది



అధ్యాపక అధ్యాపకేతర సిబ్బంది రక్తదాన శిబిరంలో విరివిగా పాల్గొని రక్తదానం చేశారు. ఈ కార్యక్రమంలో శ్రీచైతన్య కాలేజీల ఏజీఎం బివి ప్రసాద్ స్కూల్స్ ఏజీఎం సురేష్, విద్యాసంస్థల డీన్లు అధ్యాపక అధ్యాపకేతర సిబ్బంది ప్రిన్సిపాల్స్ పాల్గొన్నారు.

# డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులో రూ :4,48,500 జరిమానా

**తిరుపతి బ్యూరో, మేజర్‌న్యూస్:** జిల్లా ఎస్పీ ఎల్.సుబ్బరాయుడు ఆదేశాల మేరకు, తిరుపతి ట్రాఫిక్ డీఎస్పీ రామకృష్ణ ఆచారి, పర్యవేక్షణలో గురువారం తిరుపతి పట్టణంలో రోడ్డు ప్రమాదాలను తగ్గించే ఉద్దేశంతో ట్రాఫిక్ పోలీసులు డ్రంక్ అండ్ డ్రైవ్ ప్రత్యేక తనిఖీలు నిర్వహించారు. ఈ తనిఖీలలో భాగంగా, తాగి వాహనం నడిపిన 44 మందిపై కేసులు నమోదు చేయడమే కాకుండా, ట్రాఫిక్ అంతరాయం కలిగించిన 17 మందిపై కూడా కేసులు బుక్ చేయడం జరిగింది. తదనంతరం, 3వ అదనపు జ్యూడీషియల్ మేజిస్ట్రేట్ కోర్టు తిరుపతి సంధ్యారాణి విచారణ జరిపి, డ్రంక్ అండ్ డ్రైవ్ కేసుల్లో పాల్గొన్న 44 మందికి ఒక్కొక్కరికి రూ.10,000 చొప్పున జరిమానా విధించారు. ట్రాఫిక్ అంతరాయం కలిగించిన 17 మందికి ఒక్కొక్కరికి రూ.500 చొప్పున జరిమానా విధించారు. మొత్తం జరిమానా మొత్తం రూ.4,48,500.

# కనుల విందుగా ఆనందవల్లి అగస్తేశ్వరుల కళ్యాణం

**భూలోక కైలాసంగా ముస్తాబైన ముక్కోటి ఆలయం**

**ఆదిదంపతుల కళ్యాణాన్ని తిలకించడానికి తండోపతండాలుగా భక్తులు**

**భక్తులందరికీ అన్న ప్రసాదాల వితరణ**

**చంద్రగిరి, మేజర్‌న్యూస్:** మండలంలోని తొండవాడ సమీపంలోని పవిత్ర స్వర్ణముఖి నది ఒడ్డున వెలసి ఉన్న రుద్ర పాదాల ముక్కోటి దేవాలయంలో వార్షిక బ్రహ్మోత్సవాల సందర్భంగా గురువారం ఆది దంపతులైన ఆనందవల్లి, అగస్తీశ్వర స్వామి వారి కళ్యాణం కనులు విందుగా నిర్వహించారు. ప్రధాన అర్చకులు సుబ్రమణ్య స్వామి, సహాయ అర్చకులు ప్రసాద్ స్వామి, హేమంత స్వాముల బృందం వేకువ జామున స్వామి వారిని, అమ్మవారిని నిద్ర మేల్కొలిపి నిత్య పూజలు ప్రారంభించారు. నానావిధ పరిమళ ద్రవ్యాలతో అభిషేకం నిర్వహించి, నూతన పట్టు పీతాంబరాలను ధరింపజేసి, బంగారు ఆభరణాలతో అలంకరించి, వివిధ సువాసనలు వెదజల్లే పూలతో సింగారించి ఆనందవల్లి దేవిని పెళ్లికూతురుగా, అగస్తేశ్వర స్వామి వారిని పెళ్లికొడుకుగా ముస్తాబు చేశారు. సాయంకాలం



కళ్యాణ వేదిక పైకి మేళ తాళాలతో వేంచేపుగా తీసుకొని వచ్చారు. వేదమంత్రాలతో కళ్యాణ తంతును నిర్వహించారు. ఆది దంపతుల కళ్యాణాన్ని తిలకించడానికి భక్తులు పెద్ద ఎత్తున ఆలయానికి చేరుకున్నారు. స్వామి వారి కళ్యాణంలో వినియోగించిన తలంబ్రాలను, పుష్పాలను భక్తులకు ప్రసాదంగా అందించారు. ఆలయ వంశపారంపర్య ధర్మకర్త మొగిలి రఘురామిరెడ్డి గ్రామస్తులతో కలిసి పెద్ద ఎత్తున భక్తులకు అన్న ప్రసాదాలను అందించారు. ఈ కార్యక్రమంలో పలు గ్రామాల నుంచి భక్తులు, తొండవాడ గ్రామస్తులు యువత పాల్గొన్నారు.




## విలేకరులు కావలెను

నేటి దినపత్రిక సూర్యలో చిత్తూరు జిల్లాలోని కింది మండలాల్లో పనిచేయుటకు ఉత్సాహవంతులైన, యువకులు విలేకరులుగా కావలెను.

**పూతలపట్టు నియోజకవర్గం :**

1.పూతలపట్టు

**కుప్పం నియోజకవర్గం :**

1. రామకుప్పం.

**పలమనేరు నియోజకవర్గం :**

1.గంగవరం, 2.బైరెడ్డిపల్లి

కె.సురేష్‌బాబు (బ్రాంచ్ మేనేజర్) ఫోన్ నెంబర్: 9346318232

ఎన్.లక్ష్మినారాయణ (రీజనల్ మేనేజర్) ఫోన్ నెంబర్: 6301107116

# కోటి సంతకాలతో కూటమి ప్రభుత్వాన్ని నిలదీద్దాం

**- రామారెడ్డి కండ్రిగ గ్రామంలో ఎంపీపీ కురుగొండ ధనలక్ష్మి ఆధ్వర్యంలో**
**-వైద్య కాలేజీల ప్రైవేటీకరణకు నిరసనగా కోటి సంతకాల సేకరణ కార్యక్రమం**



నాయుడుపేట, మేజర్‌న్యూస్: కోటి సంతకాలతో ప్రభుత్వ మెడికల్ కళాశాలల ప్రయివేటీకరణను అడ్డుకుందామని నాయుడుపేట ఎంపీపీ కురుగొండ ధనలక్ష్మి అన్నారు. గురువారం నాయుడుపేట మండలంలోని రామారెడ్డి కండ్రిగ గ్రామంలో కోటి సంతకాల సేకరణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఇంటింటికి వెళ్లి వైద్య కళాశాలల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా ప్రజల నుంచి కోటి సంతకాల సేకరణ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మాజీ ఎమ్మెల్యే కిలివేటి సంజీవయ్య ఆదేశాల మేరకు ఈ కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగిందన్నారు. ప్రభుత్వ మెడికల్ కళాశాలలను ప్రయివేటు పరం చేయడం వలన వైద్య విద్య భారంగా మారి పేద పిల్లలు వైద్య విద్యకు దూరం అవుతారన్నారు. వైద్య విద్యను ప్రయివేటీకరణ చేయడం వలన వచ్చే అనర్థాలను ప్రజలకు వివరించారు. రాజకీయ కక్షతో సీఎం చంద్రబాబు వైద్యవిద్యను ప్రైవేటీకరణ చేసేందుకు కుట్రలు పన్నుతున్నారని .. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ఇచ్చిన హామీలు నెరవేర్చకపోగా ప్రభుత్వ మెడికల్ కళాశాలను తన అనుచరులకు కట్టబెట్టడం ద్వారా చంద్రబాబు వేల కోట్ల దండుకోవాలని చూస్తున్నారని అన్నారు.ప్రభుత్వ వైద్య కళాశాలలను కూటమి ప్రభుత్వం ప్రైవేటీకరణ చేయడాన్ని వ్యతిరేకిస్తూ వైఎస్సార్సీపీ చేపట్టిన కోటి సంతకాల సేకరణ కార్యక్రమం ప్రజల్లో చైతన్యం తెచ్చిందని ప్రభుత్వ మెడికల్ కాలేజీలను ప్రైవేటీకరణ చేస్తే వైఎస్ఆర్‌సీపీ అడ్డుకుంటుందని పేదలకు మంచి జరగాలని మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్రెడ్డి తలపెట్టిన ప్రతి పనిని నీరుగారుస్తూ కూటమి నేతలు రాక్షసానందం పొందుతున్నారని వైద్య విద్యను పేదలకు దూరం చేస్తే ప్రజలు సహించరని కూటమి ప్రభుత్వానికి తగిన బుద్ధి చెప్పడం ఖాయమని ఆమె స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో వైసీపీ సీనియర్ నాయకులు మాజీ సర్పంచ్ భూపయ్య, రమణారెడ్డి, చెంగారెడ్డి,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## వాస్తవాలు తెలుసుకొని వైకాపా నాయకులు మసులుకోవాలి

**- తెలుగుదేశం నేత నాగమల్లి దుర్గాప్రసాద్**



శ్రీకాళహస్తి మేజర్‌న్యూస్: శ్రీకాళహస్తి నియోజకవర్గంలో వైయస్సార్ పార్టీ నాయకులు, కార్యకర్తలు వాస్తవాలు తెలుసుకొని మసులుకోవాలని తెలుగుదేశం పార్టీ నేత నాగమల్లి దుర్గాప్రసాద్ ఒక ప్రకటనలో తెలిపారు. శ్రీకాళహస్తి మాజీ శాసనసభ్యులు బియ్యపు మధుసూదన్ రెడ్డి సేవ రాజకీయాలు మానుకొని, అభివృద్ధికి తోడ్పడాలని తెలిపారు. అర్ధనారీశ్వర స్వామి ఆలయంలో ఏమి జరిగిందని, ఏమి జరగలేదని వాస్తవాలు తెలపాలని కోరారు. శివం టు శివం రోడ్డు నిర్మాణంలో ఉన్నందున అక్కడ వర్షపు నీరు ఉన్నది, ఇది తెలుసుకోవాలని కోరారు. శ్రీకాళహస్తి నియోజకవర్గంలో బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి చేస్తున్న అభివృద్ధిని జీర్ణించుకోలేక బియ్యపు మధుసూదన్ రెడ్డి అవాక్కులు చవాకులు పేలుతున్నారని తెలిపారు. ఇది సరైన పద్ధతి కాదని తెలిపారు.

## సాయిబాబా ఆలయంలో ప్రత్యేక పూజలు

కార్వేటినగరం (మేజర్ న్యూస్): కార్వేటినగరం మేజర్ పంచాయతీ బాలాజీ కాలనీ వద్ద వెలసిన సాయిబాబా ఆలయంలో గురువారం ఉదయం స్వామివారికి అభిషేకం ప్రత్యేక పూజలు నిర్వహించారు. మధ్యాహ్నం ఆలయ వద్ద ప్రతిరోజు భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఆలయం దర్శించుకున్న భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్షులు రాయల్ చెరువు, లతా బాలాజీ, ప్రధాన కార్యదర్శి చంద్రారెడ్డి, ఉపాధ్యక్షులు రామిశెట్టి రాజశేఖర్, కోశాధికారి గౌతమ్ రాజు, ఉప కోశాధికారి చిరంజీవి రెడ్డి భక్తులు కమిటీ సభ్యులు మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## బ్రెయిన్ ట్యూమర్ బాధితుడికి రాజనేని సాయం

గూడూరు, మేజర్‌న్యూస్: మండల పరిధిలోని అయ్యవారిపాలెం గ్రామంలో బ్రెయిన్ ట్యూమర్‌తో బాధ పడుతున్న సందీప్‌కు రాజనేని రామానాయుడు చారిటబుల్ ట్రస్ట్ ఆర్థిక సాయం అందచేశారు. గురువారం రాజనేని రామానాయుడు ఛారిటబుల్ ట్రస్ట్ ద్వారా అయ్యవారి పాళెం గ్రామానికి చెందిన ఎంట్రపాటి సందీప్‌కు అందచేశారు. బి ఫార్మసీ చదువుతున్న సందీప్ దుర దృష్టవశాత్తు బ్రెయిన్ లో ట్యూమర్లు వచ్చాయి. బెంగుళూరులోని కిద్వాయ్ కాన్సర్ హాస్పిటల్‌లో చికిత్స తీసుకుంటున్నాడు. పేద నిరుపేద కుటుంబానికి చెందిన సందీప్ వైద్యం కోసం ఇబ్బందులు పడుతున్న సమయంలో వైద్య ఖర్చుల కోసం ట్రస్ట్‌ని సంప్రదించారు. దీనిపై పరిశీలించిన ట్రస్ట్ బాధ్యులు బెంగుళూరు హాస్పిటల్‌లో చికిత్స పొందుతున్న సందీప్‌కు ప్రతినిధి ద్వారా 30,000/- రూపాయలు అందించటం జరిగింది. సందీప్ త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు.



## కోటి సంతకాల సేకరణ కార్యక్రమానికి విశేష స్పందన

కార్వేటి నగరం మేజర్‌న్యూస్: కార్వేటినగరం ముస్లిం కాలనీలో మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణ చేస్తున్న కూటమి ప్రభుత్వ కసరత్తులను అడ్డుకొనడానికి వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వైయస్ జగన్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు కోటి సంతకాల కార్యక్రమానికి విశేష స్పందన వస్తుందని నియోజకవర్గ సమన్వయకర్త కృపా లక్ష్మి అన్నారు. గంగాధర నెల్లూరు నియోజకవర్గంలోని కార్వేటి నగర మండలం ముస్లిం కాలనీలో కోటి సంతకాల సేకరణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలో ఇంటింటికి కూటమి ప్రభుత్వ చేస్తున్న మెడికల్. కాలేజీల ప్రైవేటీకరణను రద్దు పరచడానికి కోటి సంతకాలు చేస్తున్నామని తెలిపారు. కార్యక్రమంలో మండల నగరం మేజర్ పంచాయతీ సర్పంచ్ ధనంజయ వర్మ మండల వైస్ ప్రెసిడెంట్. ఎంపీపీ లతా బాలాజీ, ధనా యాదవ్ మరియు రవి ముస్లిం మైనారిటీ నాయకులు తాహీర్ ఖాన్, నిస్సార్ , జైల, షబ్బీర్, సద్దాం, లాల్ బాషా, సమీర్, ముస్తాక్, అమినుల్లా పాల్గొనడం జరిగినది.



## 23న తిరుపతి కరుణీగర్ అభ్యుదయ సంఘం సర్వసభ్య సమావేశం



తిరుపతి సిటీ,మేజర్ న్యూస్: ఈనెల 23వ తేదీ ఆదివారం స్థానిక కేటీ రోడ్ లోని స్టేట్ బ్యాంక్ మిద్దె పైన ఎన్జీవోస్ ఫంక్షన్ హాల్ నందు తిరుపతి కరుణీగర్ అభ్యుదయ సంఘం వార్షిక సర్వసభ్య సమావేశం ఉదయం 9 నుంచి సాయంత్రం 5 గంటల వరకు నిర్వహించనున్నట్లు సంఘం అధ్యక్షుడు ఎస్. సీతాపతి పిళ్లై తెలిపారు.గురువారం స్థానిక ప్రెస్ క్లబ్ నందు జరిగిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ..చిత్రగుప్త స్వామిని మూలపురుషుడిగా పూజించే కరణం కులస్తులైన తాము గత 30 ఏళ్లుగా ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తూ వస్తున్నామన్నారు. 23వ తేదీ ఉదయం 9 నుంచి మధ్యాహ్నం 1గంట వరకు సమావేశంలో పలు విషయాలపై చర్చిస్తామన్నారు. మధ్యాహ్నం భోజన విరామం తర్వాత వివాహ పరిచయ వేదిక ఉంటుందన్నారు.అలాగే అలాగే ఉన్నత చదువు చదువుతున్న మెరిట్ స్టూడెంట్స్ కు ప్రోత్సాహక నగదు పురస్కారం ఉంటుందని అన్నారు. కార్యక్రమంలో భాగంగా ఐ క్యాంప్, డెంటల్ క్యాంప్ తో పాటు రక్తదాన కార్యక్రమం ఉంటుందన్నారు. ఎడ్యుకేషన్ ఫైజ్ మనీ పొందాలనుకునేవారు వారి పూర్తి బయోడేటాను ఎడ్యుకేషనల్ కన్వీనర్ వి. శ్రీధర్ (9985052209) ను ఈనెల 15వ తేదీ లోపు సంప్రదించి అందజేయాలన్నారు. 23న జరిగే కార్యక్రమానికి తిరుపతి అలాగే పరిసర ప్రాంతాల కరణం కులస్తులందరూ హాజరయ్యి కార్యక్రమాన్ని జయప్రదం చేయాల్సిందిగా ఆయన పిలుపునిచ్చారు.సమావేశంలో సంఘం కార్యదర్శి సి.రమణ, కోశాధికారి బి.ఆర్ రవిశంకర్, ఎడ్యుకేషనల్ ఫండ్ కన్వీనర్ శ్రీధర్, ఉప కార్యదర్శి కే.చంద్రశేఖర్, ఉపాధ్యక్షులు సోమ సుందరం, కె.తులసీరామ్ పిళ్లై పాల్గొన్నారు.

## శ్రీకాళహస్తి పేట బ్రదర్స్ ఆధ్వర్యంలో డొక్కా సీతమ్మ అన్నదానం



శ్రీకాళహస్తి, మేజర్ న్యూస్: ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఆశయంలో భాగంగా ఆర్టీసీ బస్టాండ్ సర్కిల్‌లో పేట బ్రదర్స్ ఆధ్వర్యంలో 67 వ వారం డొక్కా సీతమ్మ అన్నదాన కార్యక్రమంను పవన్ కళ్యాణ్ ఆశయాలు కృషి కోసం పనిచేసే జనసేన నాయకులు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో శ్రీమతి డొక్కా సీతమ్మ అన్నదాన కార్యక్రమ నిర్వాహకులు పేట చంద్రశేఖర్, పేట చిరంజీవి, మనీ ,నవీన్, ముని చంద్ర, రాజా, చందు, యాసిన్ భాష, పలని స్వామి, సాయి, గోపి వీర మహిళలు బత్తెమ్మ, దుర్గ తదితరులు పాల్గొన్నారు.

## ఆవు పంచతంతో అర్ధనారీశ్వర స్వామి ఆలయం సంప్రోక్షం

శ్రీకాళహస్తి మేజర్‌న్యూస్: మాజీ శాసనసభ్యులు మధుసూదన్ రెడ్డి అపవిత్రమైన వ్యాఖ్యలకు నిరసనగా శ్రీకాళహస్తి తెలుగుదేశం పార్టీ నేతలు, కార్యకర్తలు గురువారం అర్ధనారీశ్వర స్వామి ఆలయం వద్ద కార్యానిర్వహణ అధికారిపై, అక్కడ విధులు నిర్వహిస్తున్న ఒప్పంద కార్మికుడిపై విచక్షణ కోల్పోయి హిందూ బంధువులు మనోభావాలను దెబ్బతినే రీతిలో ప్రవర్తించిన తీరుకు నిరసన కార్యక్రమం చేపట్టారు. శ్రీకాళహస్తి శాసనసభ్యులు బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి ఆదేశానుసారం ఆవు పంచతంతో పసుపు నీళ్లతో ఆలయ పరిసర ప్రాంతాలలో సంప్రోక్షం చేయడం జరిగింది, ఈ సందర్భంగా శ్రీకాళహస్తి పట్టణ ప్రధాన కార్యదర్శి కాసరం రమేష్ మాట్లాడుతూ శివం టు శివం రోడ్డు నిర్మాణ దశలో ఉన్నటువంటి సందర్భంలో వర్షం రావడం వల్ల విద్యుత్ సరఫరా అంతరాయం కలగడం జరిగింది. కార్యక్రమంలో నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



## జిల్లాలో రబీ సీజన్లో రెండున్నర లక్షల ఎకరాల్లో వరి పంట సాగు



వాకాడు, మేజర్‌న్యూస్ : జిల్లాలో రబీ సీజన్ ప్రారంభమైందని ఈ సీజన్లో రెండున్నర లక్షల ఎకరాల వరి పంట సాగు అవుతుందని తిరుపతి జిల్లా వ్యవసాయ అధికారి ప్రసాద్ రావు అన్నారు. వాకాడులోని రైతు సేవా కేంద్రంలో గురువారం రైతులకు వీడియో కార్డులను,యూరియాను ఆయన పంపిణీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా వ్యవసాయ అధికారి ప్రసాదరావు మాట్లాడుతూ రైతులందరికీ యూరియా సక్రమంగా అందేలా రైతులందరికీ యూరియా కార్డులను అందజేసి తద్వారా ఎరువులను పంపిణీ చేస్తున్నామన్నారు. అలాగే రైతులు యూరియాను ఎక్కువగా వాడకుండా ఉండేందుకు రైతులకు అవగాహన కల్పిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో వాకాడు మండల వ్యవసాయ శాఖ అధికారి దీప రైతులు పాల్గొన్నారు.

## ప్రజలకు ఇస్తామన్న సూపర్ సిక్స్ పథకాలు అట్టర్ ఫ్లాప్

**- ఎమ్మెల్సీ మేరిగ మురళీధర్**



వాకాడు, మేజర్‌న్యూస్: చంద్రబాబు అధికారంలోకి వచ్చిన వెంటనే సూపర్ సిక్స్ పథకాలు అమలు చేయడంలో అట్టర్ ఫ్లాప్ అయ్యాడని ఎమ్మెల్సీ మేరుగ మురళీధర్ అన్నారు. గురువారం వాకాడు మండలం కొండాపురం గ్రామంలోని మండల వైకాపా కన్వీనర్ సుధాకర్ నాయుడు ఆధ్వర్యంలో మెడికల్ కాలేజీల కోటి సంతకాల కార్యక్రమంలో భాగంగా రచ్చబండ కార్యక్రమం నిర్వహించారు. ఈ సమావేశంలో రాష్ట్ర వైకాపా నాయకులు కొడవలూరు దామోదర్ రెడ్డి, మండల వైకాపా కన్వీనర్ సుధాకర్ నాయుడు, సర్పంచ్ సిద్దారెడ్డి మధుసూదన్ రెడ్డి, ఉప సర్పంచ్ పాపారెడ్డి రాజశేఖర్ రెడ్డి, వెంకటరత్నం, మండల ప్రజా పరిషత్ ఉపాధ్యక్షులు వాటం గారి వెంకట రమణయ్య, నాయకులు నేదురుమల్లి హిమ కుమార్ రెడ్డి, మాజీ ఎంపీపీ మధుసూదన్ రెడ్డి, కాంచన్, రత్నయ్య గౌడ్, లోక కళ్యాణ్, కోదండ రెడ్డి, నెల్లూరు పెంచల్ రెడ్డి ఉన్నారు.

## మాజీ ఎమ్మెల్యే బియ్యపు వ్యాఖ్యలు సరికాదు

### శ్రీకాళహస్తి బీజేపీ నేతలు

**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** భారతీయ జనతాపార్టీ నాయకులు శ్రీకాళహస్తి మాజీ శాసన సభ్యులు మధుసూదన్ రెడ్డి వ్యాఖ్యలు ఖండిస్తూ మీడియా సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. వారు శ్రీకాళహస్తి మాజీ శాసనసభ్యులు బియ్యపు మధుసూదన్ రెడ్డి శ్రీకాళహస్తి దేవస్థానం ఈవోపై చేసిన వ్యాఖ్యలను తీవ్రంగా ఖండించారు.



కూటమి ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధిని ఓర్చుకోలేక ఈఓ పైన మాట్లాడటం సరికాదన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు. కార్యకర్తలు పాల్గొన్నారు.

## శవ రాజకీయాలు మానుకో బియ్యపు మధుసూదన్ రెడ్డి

### తెలుగుదేశం పార్టీ నేత జి.విజయ్ కుమార్

**శ్రీకాళహస్తి మేజర్‌న్యూస్:** శ్రీకాళహస్తి మాజీ శాసన సభ్యులు బియ్యపు మధుసూదన్ రెడ్డి శవ రాజకీయాలు మానుకోవాలని, రాజకీయాలలో హుందాగా వ్యవహరించాలని శ్రీకాళహస్తి తెలుగుదేశం పట్టణ అధ్యక్షులు జి విజయ్ కుమార్ ఒక ప్రకటనలో తెలిపారు.



ఆయన మాట్లాడుతూ అర్ధనారీశ్వర స్వామి ఆలయం దగ్గర శివం టు శివం రోడ్డు నిర్మాణం జరుగుతున్నది. దీని ఫలితంగా కార్తీక మాసం సందర్భంగా భక్తులకు ఎటువంటి ఇబ్బందులు లేవు. ప్రతిరోజు యధావిదంగా భక్తులు అర్ధనారీశ్వర స్వామిని దర్శనం చేసుకుంటున్నారు. వాస్తవాలు తెలుసుకొని వైఎస్ఆర్ పార్టీ నాయకులు కార్యకర్తలు మసులుకోవాలని హెచ్చరించారు. వైయస్సార్ పార్టీ మాజీ శాసనసభ్యులు బియ్యపు మధుసూదన్ రెడ్డి శవ రాజకీయాలు మానుకొని శ్రీకాళహస్తి నియోజకవర్గం అభివృద్ధికి సలహాలు, సూచనలు ఇవ్వాలని హితవు పలికారు. శ్రీకాళహస్తి శాసన సభ్యులు బొజ్జల వెంకటసుధీర్ రెడ్డి శ్రీకాళహస్తి నియోజక వర్గాన్ని అభివృద్ధి పథంలో నడుపుతున్నారు. దీనిని ఓర్వ లేకుండా వైయస్సార్ పార్టీ నాయకులు శవ రాజకీయాలు చేస్తున్నారని తెలిపారు.

## నాగభూషణంనకు స్వాగతం పలికిన కోలా ఆనంద్

**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** శ్రీకాళహస్తి వాయులింగేశ్వరుని పుణ్యక్షేత్రానికి బిజెపి స్టేట్



ప్రోగ్రామ్స్. ప్రోటోకాల్ ఇంచార్జ్ పాతూరి నాగభూషణం విచ్చేశారు. వారికి ఆలయ అతిథి గృహం వద్ద భారతీయ జనతా పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షులు కోలా ఆనంద్ ఆత్మీయ స్వాగతం తెలియజేయటం జరిగింది. ఆలయంలో వారు ప్రత్యేక పూజలు నిర్వహించి, శ్రీకాళహస్తీశ్వర స్వామి అమ్మవార్ల దర్శనం చేసుకోవడం జరిగింది. అనంతరం వేద ఆశీర్వచనం ధర్మకర్తల మండలి అధ్యక్షులు, ఆలయ అధికారులు వారికి స్వామి అమ్మవార్ల చిత్రపటం, తీర్థప్రసాదాలు అందజేయడం జరిగింది.

## పర్యావరణ వ్యవస్థలను నిర్మించడంలో ఏఐ పాత్ర కీలకం

### కృత్రిమ మేధస్సుని స్థిరమైన వ్యాపార అభివృద్ధి

**చంద్రగిరి, మేజర్‌న్యూస్:** మోహన్ బాబు విశ్వవిద్యాలయంలో 3వ అంతర్జాతీయ సదస్సును స్కూల్ ఆఫ్ కామర్స్ అండ్ మేనేజ్మెంట్ గురువారం ప్రారంభించారు. ఈ సదస్సు నవంబర్ 6 నుండి 8 వరకు నిర్వహించనున్నారు. ఈ సదస్సులో సస్టైనబుల్ ప్రాక్టీసెస్ ఇన్ బిజినెస్ మేనేజ్మెంట్, రీథింకింగ్ అండ్ రీడిజైనింగ్ ది బిజినెస్ ఎకో-సిస్టమ్ ,ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ అనే సుదీర్ఘ చర్చ నిర్వహిస్తున్నారు. ఆర్టిఫిషియల్ఇంటెలిజెన్స్ ద్వారా ప్రారంభించబడిన వినూత్న, స్థిరమైన వ్యాపార పద్ధతులను అన్వేషించడం ఈ సదస్సు లక్ష్యం. మొదటి రోజు, యుఎఇలోని జాయెద్ విశ్వవిద్యాలయం నుండి ప్రొఫెసర్ అనస్టిస్ కె. ఫోటియాడిస్ ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సదస్సులో ఆయన మాట్లాడుతూ కృత్రిమ మేధస్సుని స్థిరమైన వ్యాపార నమూనాలలో అనుసంధానించడం యొక్క ప్రాముఖ్యతను ఆయన నొక్కి చెప్పారు. ఐఐఎం లక్నో నుండి డాక్టర్ ఎస్. వెంకటరమణయ్య, నోయిడా నుండి డాక్టర్ రేణు శర్మ, బెంగళూరులోని కిండ్రిల్ కంపెనీ అసోసియేట్ డైరెక్టర్ డాక్టర్ ఎస్. మహేష్ పవన్ వంటి ప్రముఖ నిపుణులు కూడా ఆర్థికం, మానవ వనరులు, మార్కెటింగ్ , పర్యాటకం వంటి వివిధ డొమైన్లలో స్థిరత్వాన్ని ప్రోత్సహించడంలో ఏఐ పాత్రపై అంతర్దృష్టితో కూడిన ప్రసంగాలు చేశారు. "వ్యాపార నమూనాలను తిరిగి మూల్యాంకనం



చేయడం, స్థిరమైన పర్యావరణ వ్యవస్థలను నిర్మించడంలో ఏఐ పాత్ర" అనే అంశంపై ప్యానెల్ చర్చ నిర్వహించబడింది. ఈ చర్చను ప్రొఫెసర్ అవనిజా మోడరేట్ చేశారు. వివిధ దేశాలు ,రాష్ట్రాల నుండి ప్రతినిధులు చురుకుగా పాల్గొని తమ పరిశోధనా పత్రాలను సమర్పించారు. ఈ కార్యక్రమంలో భాగంగా స్థిరమైన వ్యాపార పద్ధతులపై ఎంపిక చేసిన పరిశోధనా పత్రాలతో కూడిన సావనీర్ను విడుదల చేశారు. ఈ కార్యక్రమానికి రీసెర్చ్ డీన్ ప్రొఫెసర్ అవిరేణి శ్రీనివాసులు, ఇంజనీరింగ్ డీన్ ప్రొఫెసర్ ఎస్. బాబు సేనాపతి, స్కూల్ ఆఫ్ కామర్స్ అండ్ మేనేజ్ మెంట్ డీన్ డాక్టర్ టి. మాధవి కూడా స్థిరత్వంలో ఏఐ యొక్క ఇంటర్ డిసిప్లినరీ స్వభావాన్ని నొక్కి చెప్పారు. ఈ కార్యక్రమాన్ని కన్వీనర్ డాక్టర్ పి. సుబ్రహ్మణ్యాచారి, కో-కన్వీనర్ డాక్టర్ బి. ఉజ్వల విజయవంతంగా సమన్వయం చేశారు. అధ్యాపక సభ్యులు, పరిశోధనా పండితులు విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొని, సదస్సును విజయవంతం చేశారు.

## ఆర్థిక దోపిడి సామాజిక పీడనల నుండి విముక్తి సోషలిజంతోనే సాధ్యం

### సీపీఎం జిల్లా కార్యదర్శి వాడ గంగరాజు

**పలమనేరు మేజర్‌న్యూస్:** 108 సంవత్సరాల క్రితం 1917 నవంబర్ 7 న రష్యాలో లెనిన్ నాయకత్వంలో సోషలిజం అధికారంలోకి వచ్చిన



తర్వాత ప్రపంచానికే దశాదిశా నిర్దేశించిన సోషలిజం ఫలితాలు ప్రపంచవ్యాప్తంగా పుంజుకుంటున్నాయని తెలిపారు. నవంబర్ 7 సోషలిస్టు విప్లవ దినోత్సవం విస్తృతంగా విద్యార్థుల్లోనూ మేధావులను రైతులు కార్మికుల అన్ని వర్గాల్లోనూ తీసుకెళ్లడానికి సిపిఎం శ్రేణులు కృషి చేస్తాయని గురువారం పలమనేరు డిగ్రీ కళాశాల వద్ద విద్యార్థులకు కరపత్రాలు పంపిణీ చేశారు. ముఖ్య అతిథిగా హాజరైన సిపిఎం జిల్లా కార్యదర్శి వాడ గంగరాజు మాట్లాడుతూ ప్రపంచంలో ప్రజా సమస్యల పరిష్కారం కోసం సోషలిజమే ప్రత్నామ్యాయ మార్గమని సోషలిజం గురించి ప్రస్తుతం ఉన్న జనరేషనికి అర్థం కావాలని దీనికోసం సిపిఎం విస్తృతంగా రకరకాల కార్యక్రమాలతో ప్రచారం చేస్తున్నదని తెలిపారు. అందులో భాగంగానే గురువారం కరపత్రాలు పంపిణీ తెలిపారు. ప్రజల అభివృద్ధి అంటే పెద్ద పెద్ద మేడలు కాదని వాళ్లు ఆర్థికంగా సామాజికంగా అభివృద్ధి అయినప్పుడే ఇది నిజమైన అభివృద్ధి అని అలాంటి అభివృద్ధి సిపిఎం నేతృత్వంలో కేరళ రాష్ట్రంలో పేదరికం నిర్మూలించిన ఘనత కమ్యూనిస్టులకు సాధ్యమైందన్నారు. స్వాతంత్రం వచ్చి 76 సంవత్సరాలు అవుతున్నా ఇంకా దేశంలో గాని ఇతర రాష్ట్రాల్లో గాని పేదరికం ఎందుకు నిర్మూలించలేదని తెలిపారు.అలాంటి సోషలిస్టు విప్లవం స్ఫూర్తితో ప్రపంచవ్యాప్తంగా అనేక దేశాల్లో సోషలిజం వైపు ప్రజల ఆలోచిస్తున్నారని దేశంలో కూడా అలాంటి ఆలోచనలు చేయాలని పిలుపునిచ్చారు. నవంబర్ 7 అక్టోబర్ విప్లవం దినోత్సవం సందర్భంగా సోషలిజం సాధించేందుకు యువతరం నడుము కట్టాలి శ్రామిక వర్గం రాజ్యాధికారం కోసం పోరాడాలి అప్పుడే ఆర్థిక సామాజిక న్యాయం సాధించు కోగలుగు తామని తెలిపారు. కష్టజీవికి పట్టం కట్టేది సోషలిజం, సమానత్వం ప్రజాస్వామ్యం సంపూర్ణంగా వెలసిల్లే వ్యవస్థ సోషలిజం, నిజమైన మానవత్వం పరిపూర్ణంగా వికసించే వ్యవస్థ సోషలిజం అందుకే సోషలిజమే మన మార్గం, సోషలిజం సాధించే దిశగా ముందుకు సాగుదాం సమైక్యంగా ముందడుగు వేద్దాం సోవియట్ పోరాట స్ఫూర్తితో వర్ధిల్లాలి అని చాటి చెబుదాం అని పిలిపించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా నాయకులు గిరిధర్ గుప్త, ఓబుల్ రాజు నాయకులు లక్ష్మయ్య, ప్రతాప్ పాల్గొన్నారు.

## రాళ్ళబూదుగూరులో ప్రభుత్వ సంక్షేమ పథకాలపై కళాజాత

**శాంతిపురం, మేజర్‌న్యూస్:** మండల పరిధిలోని రాళ్ళబూదుగూరు గ్రామపంచాయతీలో కుప్పం ఏరియా డెవలప్మెంట్ అథారిటీ, మండల పరిషత్ అభివృద్ధి అధికారి ఏ.పీ.ఆర్.కుమార్ ఆదేశాల మేరకు రాళ్ళబూదుగూరు గ్రామపంచాయతీ కార్యదర్శి శివ శంకరయ్య, సర్పంచ్ లక్ష్మి మురుగేష్ ఆధ్వర్యంలో గురువారం ప్రభుత్వం ప్రజలకు అందిస్తున్న సంక్షేమ పథకాలపై కళాజాత రూపంలో అవగాహన కార్యక్రమాన్ని గ్రామంలో నిర్వహించారు. ఎన్డీఏ కూటమి ప్రభుత్వం ప్రజలకు అందిస్తున్న పలు అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలను కళాకారుల చేత పాటల ద్వారా మరియు నృత్యాలతో ప్రజలకు అవగాహన కల్పించారు. ముఖ్యంగా పరిసరాల పరిశుభ్రత, స్వచ్ఛ ఆంధ్ర స్వర్ణాంధ్ర కార్యక్రమం గురించి



ప్రజలకు వివరించారు. ఈ కార్యక్రమంలో రాళ్ళబూదుగూరు యూనిట్ ఇంచార్జ్ ఆర్ ఎస్ మని,టిడిపి పార్టీ నాయకులు జయరాజ్, కుమార్, శివన్న,నారాయణ, పలువురు నాయకులు, గ్రామస్థులు,కళా బృందం సభ్యులు పాల్గొన్నారు.